

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 47 • పేజీలు : 8 • ఆదివారం 17 నవంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


# చేయని తప్పుకు శిక్ష అనుభవించా

- తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా వదిలేస్తారా?
- వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణం
- వారి పార్టీ నాయకులే అసభ్యకర పోస్టులు పెడుతున్నారు
- సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి
- ప్రజల కోసం పనిచేస్తే అక్రమ కేసులా?
- 53 రోజుల జైలు జీవితం.. మరింత పట్టుదల పెంచింది
- ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది మా లక్ష్యం
- ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి
- భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు
- నరేంద్ర మోదీ నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం..
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ, నవంబర్ 16:సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడి తల్లి, చెల్లిపైన వారి పార్టీ నాయకులే అసభ్యకర పోస్టులు పెడుతున్నారన్నారు. దిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ప్రజల కోసం పనిచేసి అక్రమ కేసులకు గురికావడం తనను బాధించిందన్నారు. అక్రమ కేసులు పెట్టి 53 రోజులు వేధించారు.. చేయని తప్పునకు శిక్ష అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎక్కడా నిరాశకు గురికాలేదు, ధైర్యం కోల్పోలేదన్నారు. 53 రోజుల జైలు జీవితం.. మరింత పట్టుదల పెరిగేలా చేసిందని, ఆ పట్టుదలను ప్రజలకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నానని చంద్రబాబు చెప్పారు. "సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయి. వ్యక్తిత్వ హననం జరుగుతోంది. మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. మమ్మల్ని మాత్రమే కాదు.. సొంత తల్లి, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తున్న వాళ్లని ఏం చేయాలి? ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదు అంటే ఎలా? సోషల్ మీడియాలో మహిళల్ని వేధించే వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరగాలి. సామాజిక మాధ్యమాల్లో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రభాగాన నంబర్ వన్‌గా ఉండాలనేది లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్టు మిగతా 7లో

# దేశం గర్వించేలా యువత

- బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత
- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా బిజెపి
- ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

**న్యూఢిల్లీ, నవంబర్ 16:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై మిగతా 7లో



## మరింత పెరిగిన కశ్మీర్ అందాలు



**శ్రీనగర్, నవంబర్ 16**: జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తున్నది. కుప్వారా జిల్లాలోని మాచిల్ సెక్టార్‌లో, బందిపొరా జిల్లాలోని అప్పర్ రీచెస్‌లో, గురెజ్, తులైల్, కంజల్వాన్‌లలోని సరిహద్దు ఏరియాల్లో భారీగా మంచు కురుస్తున్నది. దాంతో కశ్మీర్ అందాలు మరింత రెట్టింపయ్యాయి. లోయలు, కొండల పైన తెల్లటి మంచు కురుస్తున్నది. చల్లని మంచు తెంపరులు కురుస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. బందిపొరా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తెల్లటి మంచు దుప్పటి కప్పుకోవడంతో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి.

## బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

### జీ -20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు పర్యటన



**న్యూఢిల్లీ, నవంబర్ 16:** ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలుదేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించనున్నారు. గతేడాది జీ-20 సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నైజీరియాలోలో పర్యటించబోతున్నారు. 5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు (నవంబర్ 16-17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి మిగతా 7లో

## అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోంది

### అర్ష్ దల్లా అరెస్టుపై భారత అధికారులతో చర్చిస్తున్నాం
### కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ వెల్లడి



**న్యూఢిల్లీ, నవంబర్ 16:** భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించిన ఖలిస్థానీ వేర్పాటువాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష్ దల్లాను కెనడా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడిని తమకు అప్పగించాలని ఇటీవల కెనడాను భారత్ కోరింది. ఈ విషయంపై కెనడా విదేశాంగ శాఖ మంత్రి మెలానీ జోలీ స్పందిస్తూ అతడిని అప్పగించే విషయంపై భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం పెరూలోని లిమాలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వార్షిక మంత్రివర్గ సమావేశంలో మెలానీ జోలీ మాట్లాడుతూ ప్రస్తుతం అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోందని..కాబట్టి ఆ విషయంపై ఎటువంటి మిగతా 7లో

## వాడివేడిగా ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- జీరో అవర్‌పై గళం విప్పిన కూన రవికుమార్
- జీరో అవర్.. డ్రైవర్ లేని కారులా ఉందని వ్యాఖ్య..
- స్పీకర్ స్పందిస్తూ.. మంత్రులు నోట్ చేసుకుంటున్నారని వెల్లడి
- దీనిపై స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబరు 16 (ఆంధ్రపత్రిక):** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. ప్రతిపక్షం అంటూ లేకపోయినప్పటికీ అధికార తెలుగు దేశం-జనసేన-భారతీయ జనతా పార్టీ సభ్యులే ఆ పాత్రను పోషిస్తోన్నారు. కూటమి ప్రభుత్వంలోని లోపాలు, నియోజకవర్గాల స్థాయిలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి మిగతా 7లో



## శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు

విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్‌కాల్‌తో కలకలం..
బాంబు బెదిరింపుతో విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండ్..

7లో

## దారుణం

### పది మంది శిశువులు సజీవదహనం

- మెడికల్ కళాశాలలో మంటలు
- భయభ్రాంతులకు గురైన రోగులు, ఆసుపత్రి సిబ్బంది
- శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో జరిగిన ఘటన..
- సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం



**ఉత్తరప్రదేశ్,నవంబరు 16:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో16 మంది చిన్నారులు తీవ్రంగా మిగతా 7లో



## రామోజీరావు బాటలు నేటికీ ఆదర్శం

విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు నిదర్శనం
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

7లో



## జేపీ నడ్డా, ఖర్గేలకు ఈసీ నోటీసులు

- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో..
- పరస్పర ఆరోపణలు దృష్ట్యా నోటీసులు
- ఖర్గే, నడ్డాకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు
- ఖర్గే, నడ్డా వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలన్న ఈసీ
- రేపు మధ్యాహ్నంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

7లో

## పది దాటినా చీకటి.. చీకటి



- ఢిల్లీలో తీవ్రమవుతున్న కాలుష్యం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- ఢిల్లీ సర్కారు ఎన్ని ప్రయత్నాలు చేసినా కనిపించని ఫలితం

7లో



## గాలి వార్తలకు చెక్ పెట్టాలి

- తిరుమలలో రాజకీయాలు బ్యాన్ చేస్తాం
- రాజకీయాలు మాట్లాడినా,, టెలికాస్ట్ చేసినా కేసులు పెట్టిస్తాం
- తిరుమల పవిత్రను కాపాడడమే తమ ఉద్దేశ్యం
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి

7లో

## నారా వారి ఇంట విషాదం

7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# గురువాగ్గేయకారుడు

ఎందరో మహానుభావులు వాగ్గేయకారులుగా భక్తిసాగరంలో పుడమిని పులకింపజేశారు. వారిలో శ్రీ నారాయణతీర్థుడి స్థానం విశేషమైంది. యక్షగాన సంప్రదాయానికి, భజన సంప్రదాయానికి మనదైన కూచిపూడి నృత్యానికి పూనికగా,భూమికగా నిలిచినవాడు నారాయణతీర్థుడు. సిద్ధేంద్రయోగి వంటివారికి పథనిర్దేశం చేసిన గురువర్యుడు. త్యాగయ్య గురువు శొంఠి వెంకటరమణయ్య తండ్రి వెంకటసుబ్బయ్య కూడా నారాయణతీర్థుడిని గురువుగా తన గుండెలో నిలుపుకున్నారు. 'శ్రీకృష్ణతత్త్వం' తెలియాలంటే లీలాశుకుని,జయదేవుని, నారాయణతీర్థుని కృతులను ఆలకిస్తే,సర్వం బోధపడుతుందని మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య వంటివారు పలుమార్లు చెప్పారు. ఈ ముగ్గురు మహనీయులలో నారాయణతీర్థుడు మన తెలుగువాడు.ఎందరో వాగ్గేయకారులకు, నాట్యాచారులకు పరమగురువుగా ప్రబోధం చేసినవాడు. నారాయణతీర్థుడు అనగానే గుర్తుకు వచ్చేది 'తరంగాలు'. కృష్ణం కలయ సఖి సుందరం, బాల గోపాలకృష్ణ పాహి పాహి.. వంటివి నృత్య ప్రదర్శనలలో తరచూ మనకు వినిపించే గీతాలు. శరణం భవ కరుణాం మయి, ఆలోకయే శ్రీ బాలకృష్ణం,గోవర్ధన గిరిధర...మొదలైన కీర్తనలు యావత్తు దక్షిణభారతంలోనే బహుళ ప్రచారంలో ఉన్నాయి. తరంగాలలో ఉండే రుచే వేరు, ఆ మత్తు,గమ్మత్తు వేరు. అనుభవించినవారికి అర్థమవుతుంది. ఆ దివ్య గానామృతంలో మునిగితే బయటకు రావడం అసాధ్యం. దరువులు,జతులతో సాగే ఈ గాన సంప్రదాయం పరమ విలక్షణమైంది. ఇది పూర్తిగా మనదైన విద్య, మనదైన కళ, మనదైన సంప్రదాయం. బాలగోపాల మా ముద్ధర.... తరంగాన్ని రాత్రంతా పాడుతూ,ఆడుతూ తాదాత్మ్యం చెందుతూ వేడుక చేసుకొనే సంప్రదాయం నిన్నమొన్నటి వరకూ ప్రకాశం జిల్లా అద్దంకి సీమలో ఉండేది.రామాయణంవారు, బొమ్మరాజువారు, ఘోరకవివారు తరంగగానంలో ప్రసిద్ధులు. ఘంటసాల వెంకటేశ్వరరావు మొట్టమొదటగా విన్నది, నేర్చుకున్నది తరంగాలనే. మేనమామ ర్యాలి పిచ్చయ్య తరంగగానంలో ప్రముఖులు. ఘంటసాల తండ్రి కూడా తరంగాలు అద్భుతంగా పాడేవారు. సుప్రసిద్ధ నాటి భానుమతి కుటుంబానిది కూడా అదే సంప్రదాయం. శరణం భవ కరుణాం మయి వంటి తరంగాలను ఆమె సినిమాల్లో స్వయంగా పాడారు కూడా. ఇప్పటికీ అద్దంకి, ఒంగోలు ప్రాంతంలో తరంగగానం చేసేవారు ఎందరో ఉన్నారు. నారాయణతీర్థుడుజి సింగరకొండ నృసింహస్వామి సన్నిధిలో గడిపినప్పుడు ఆ ప్రాంతానికి చెందిన అరవై గ్రామాలవారు స్వయంగా ఆయన నుంచే తరంగాలు నేర్చుకున్నారు. అట్లే,కృష్ణా జిల్లా దివిసీమలోని శ్రీకాకుళం,కూచిపూడి ప్రాంతాలలోనూ తరంగగాయకులు ఉన్నారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు సైతం వడలు మరచి నృత్యం చేస్తూ,భక్త్యావేశంతో పాడే ఈ సంప్రదాయం తమిళ, కన్నడిగులను కూడా విశేషంగా ఆకర్షించింది.ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం,గుంటూరు,కృష్ణాతీరంలో తరంగసంప్రదాయం వందల ఏళ్ళు విలసిల్లింది. ఇప్పటికీ,ఒంగోలుకు చెందిన ఘోరకవి సంపత్ కుమార్ వంటివారు ఈ సంప్రదాయానికి దివిటీ పడుతూ మన మధ్యనే ఉన్నారు. తరంగాలను 'శ్రీకృష్ణ లీలా తరంగిణి' పేరుతో నారాయణతీర్థుడు రచించారు. భాగవతంలోని దశమ స్కంధం నుంచి కథలను,విశేషాలను తీసుకొని కీర్తనలుగా మలచారు. రుక్మిణీ కల్యాణంతో ఈ మహారచన సంపూర్ణమవుతుంది.ఈ కృతులలో శ్రీకృష్ణుడి లీలలు పరమ సమ్మోహనంగా ఆకృతిదాల్చాయి. మొత్తం 12 భాగాల్లో 152 కీర్తనలు ఉంటాయి.కొన్ని ప్రక్షిప్తాలను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య పెరుగుతుంది.ప్రతి కీర్తనకు ముందు శ్లోకం ఉండడంఇందులో ప్రత్యేకత. మధ్య మధ్యలో గద్యాలు,దరువులు,జతులు ఉంటాయి. ఇంతటి విశేష రచన దేశంలో ఎక్కడా కనిపించదు. కీర్తనలన్నీ సంస్కృతంలో రాసినా,తెలుగు వింటున్నంత తేటగా ఉంటాయి. సంగీతం,సాహిత్యం,నృత్యాత్మకం ముప్పేటలుగా ముడివేసుకొని సాగే ఈ కీర్తనలు రస, భావ, భక్తిబంధురాలు. ఇటువంటి మహాసృష్టి చేసిన నారాయణతీర్థుడి స్వగ్రామం గుంటూరు జిల్లా మంగళగిరి దగ్గర కాజా. వీరి పూర్వనామం తల్లావజ్జల గోవిందశాస్త్రి. ఒక సందర్భంలో, వేదాద్రిలోని కృష్ణానదిలో మనఃసన్యాసం తీసుకొన్నారు. ఆ తర్వాత వారణాసికి పయనమయ్యారు. అక్కడ యతీంద్రుడిగా దీక్ష ధరించారు.ఒరిస్సా మొదలు దక్షిణాది రాష్ట్రాలన్నీ సంచరించారు. ఎక్కడెక్కడో తపస్సు చేశారు. నిత్యం గానం,ధ్యానంలో తరించారు. సద్గురు శివనారాయణతీర్థుడుగా ప్రసిద్ధికెక్కారు. ఆంధ్రదేశంలోని కృష్ణాతీరంలో పుట్టి, తమిళనాడులోని కావేరీ నదీ పరీవాహక ప్రాంతంలోని తిరుపుందుర్తిలో యోగ మార్గంలో సజీవ సమాధి అయ్యారు. తెలుగు తిథుల ప్రకారం ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి వీరి జననం.మాఘ శుద్ధ అష్టమి వీరు జీవసమాధియైన రోజు. వీరు క్రీ.శ 1600–1700 సంవత్సరాల మధ్య జీవించినట్లుగా తెలుస్తోంది.పుణ్య దినాల్లో జన్మస్థలమైన కాజా లోనూ, తుది పయనం చేసిన తిరుపుందుర్తిలోనూ ప్రతిఏటా పెద్దఎత్తున ఉత్సవాలు జరుగుతాయి.ఈ రెండు ప్రదేశాలలోనే కాక,యావత్తు దక్షిణాదిలో సంగీత ప్రియులు, భక్తులు శ్రీనారాయణతీర్థుడిని స్మరిస్తూ తరంగ గానం చేస్తూ నీరాజనాలు పలుకుతారు. 'తరంగ కాలక్షేపం' గొప్ప ఆచారంగా తెలుగునాట ప్రసిద్ధి. ఎందరినో తరింప జేసి, ఎందరో శిష్యప్రశిష్యులను సంపదగా పొందిన నారాయణతీర్థుడు పరమ పుణ్యుడు,ధన్యుడు. తరంగాలతో పాటు పారిజాతాపహరణం (తెలుగు యక్షగానం), శాండిల్య భక్తిసూత్ర వ్యాఖ్య, భాట్ట భాషాప్రకాశం వంటి ఎన్నో విశిష్ట రచనలు చేశారు. కొన్ని ముద్రితములుగా, కొన్ని అముద్రితములుగా కాశీ విశ్వవిద్యాలయంలో ఉన్నట్లు చెబుతారు.నారాయణతీర్థుడు తీర్చిదిద్దిన సంప్రదాయాన్ని నిలబెట్టడమే మనం ఆ మహావాగ్గేయకారునికి ఇచ్చే నిజమైన నివాళి. ఈ సంప్రదాయాన్ని నిలబెట్టాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి.తరంగాలు మిగిలిన వాగ్గేయకార కీర్తనల వంటివి కావు. తగుమాత్రం రాగంతో, భావానికి ప్రాధాన్యతనిస్తూ, పూర్తి భక్తిభావంతో, లయ ప్రధానంగా, భజన/యక్షగాన సంప్రదాయంలో సాధన చేయాలి.పాడుతూ నాట్యం చేస్తూ,నాట్యం చేస్తూ పాడే గొప్ప విన్యాసం ఈ సంప్రదాయంలోఉంటుంది. మంచి మృదంగ వాద్య సహకారం అవసరం. ఘోరకవి సంపత్ కుమార్ వంటివారితో తెలుగునేల నలుచెరుగులా ఔత్సాహికులకు శిక్షణ ఇప్పించడం ద్వారా ఈ సంప్రదాయాన్ని నిలుబెట్టుకోవచ్చు. శ్రీ నారాయణ తీర్థునిపై జయదేవుని ప్రభావం ఉన్నదని పెద్దలు చెబుతారు.కీర్తనా రచనలో తాళ వైవిధ్యం ప్రత్యేక ఆకర్షణ. పల్లవి,చరణాలు వివిధ తాళాలలో పాడుతూ ఉంటే? పాడేవారే కాక, వినేవారు కూడా మైమరచి నాట్యం చేసేలా అంతటి ఆకర్షణ లఉంటుంది.దరువులు,జతులు సమ్మోహనం చేస్తాయి. ప్రసిద్ధమైన రాగాలే కాక, కర్ణాటక సారంగ,మంగళకాపి వంటి 'అపూర్వ',అపురూప రాగాలను కూడా నారాయణతీర్థుడు లోకానికి పునఃపరిచయం చేశారని పండితులు చెబుతారు. హిందుస్థానీ రాగమైన ద్విజావంతి వంటి రాగాలను కర్ణాటక సంగీతంలోకి తెచ్చిన వారిలో తీర్థులవారిని మొదటివారుగానూ కొందరు చెప్పుకొస్తారు. కర్ణాటక సంగీతానికిబహుళ ప్రాచుర్యం తెచ్చిన తొలితరం వాగ్గేయకారులలో నారాయణ తీర్థుడి స్థానం విలక్షణమైంది. గీతం–వాద్యం–నృత్యం మూడింటిని సమప్రతిభతో వెలయించిన పరమోత్తమ వాగ్గేయకారుడు. 'పరమ భాగవతోత్తముడు' శ్రీ నారాయణతీర్థుడు పదహారణాల తెలుగువాడు.

# జీవితం మనిషికి దేవుడిచ్చిన వరం



మనిషికి విచక్షణవివేచన విజ్ఞానం దేవుడిచ్చిన వరంనిన్న కలిగిన బాధను తలుచుకుంటూ కృంగిపోకుండా నేడు కనిపిస్తున్న వాస్తవాన్ని గమనిస్తూ రేపటి ఆనందం కోసం దారులు వెతకాలి డబ్బు పరపతి అధికారం అద్దె ఇల్లు ఖరీదైన కారు ఆభరణాలు ఆడంబరాలు ఎప్పటికీ మనతో ఉండవు మంచితనం చిరునవ్వుప్రేమజిసొంత ఇల్లుఆత్మీయత అభిమానం ఎప్పుడూ మనతోనే ఉంటాయిఏ క్షణం నుంచి మన మనసు ఎదుటివారి మంచిని కోరుకుంటుందో ఆ క్షణం నుండి మన మనసుకు సంతోషం ప్రారంభం అవుతుంది. మనుషులను ప్రేమించాలి. వస్తువులను వాడుకోవాలి. కాని అహం అజ్ఞానంతో మనుషులను వాడుకుంటున్నాం వస్తువులను ప్రేమిస్తున్నాం కఠిన సవాళ్ళను ఛేధించాలన్నా గొప్ప విజయాలు సాధించాలన్నా ముందుగా మీ అంతరంగం పై పైచేయి సాధించాలి.

మీ మీద మీకు నమ్మకం ఉండాలి మీరు చేసే పనిలో విఫలమైనప్పుడో ఇష్టమైన వ్యక్తి ధూరమైనప్పుడో జీవితం ముగిసిపోదు ఎదురు దెబ్బలను పెద్దవిగా ఊహించుకోకండి పట్టుదలతో ముద్దుకెళ్ళినపుడే జీవితములో ఉన్నత శిఖరాలు చేరుకోగలరు సమాజానికి స్ఫూర్తి ధాతలుగా నిలువగలరు. – నేదునూరి కనకయ్య

# సమాజ సేవలో తరించిన పద్మజా నాయుడు

**నవంబర్ 17.. పద్మజా నాయుడు జయంతి**



పద్మజా నాయుడు (నవంబర్ 17, 1900–మే 2, 1975) స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, సుదీర్ఘ కాలం పాటు గవర్నర్‌గా పని చేసిన మహిళ. ఆమె హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంయుక్త వ్యవ స్థాపకురాలు. పురుషుల ఆధిపత్య ప్రజా రంగంలో, సామాజిక సేవ కురాలిగా, రాజకీయ నాయకు రాలిగా, పాలకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పద్మజా నాయుడు 1900 నవంబర్ 17న హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె (బెంగాలీ) తల్లి ప్రఖ్యాత కవి, భారత స్వాతంత్ర్య సమర యోధుడు సరోజిని నాయుడు. ఆమె (తెలుగు) తండ్రి ముత్యల గోవింద్రజులు నాయుడు వైద్యుడు. ఆమెకు జైసూర్య, లీలమణి, ఆదిత్య, రణధీర అనే నలుగురు తోబుట్టువులు. పద్మజా నాయుడు పెద్దగా చదువు కోలేదు. చిన్ననాడు చేరిన మహ బూబియా బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ళు మాత్రమే చదివారు. బాల్యంలో తరుచుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమె చదువు సరిగా సాగలేక పోయింది. ఆమె నేర్చుకున్న విద్య, సంస్కారం అంతా తన తల్లి వివాసమైన గోల్డెన్ థ్రెషోల్డ్‌కు వచ్చి పోయే వారి మధ్యే సాగి పోయింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వర్క్ శాఖను ఏర్పాటు చేసి ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమా లను చేపట్టారు. ప్రజారోగ్య పరిరక్షణకై ఆమె ఎంతో మంది ముస్లిం స్త్రీలను సభ్యులుగా చేర్చుకొని ప్లేగు రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. పౌరుల స్వేచ్ఛ కొరకు, జాగిర్ధారీ వ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించ బడిన స్వదేశీ లీగ్ అనే సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ సంస్థ ఆధ్వర్యం లోనే, ఆమె తన సంపాదకత్వంలో వన్ వరల్డ్ అనే పత్రికను నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితులైన కొందరు ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించగా, సంస్థకు పద్మజా నాయుడు సహకారాన్ని అందించారు. 1935లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడి నప్పుడు, రైతుల దుర్భర పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి ఏర్పడిన హైదరాబాద్ సహాయక సంఘానికి ఆమె అధ్యక్షురాలుగా వ్యవహ రించారు. అనేక ప్రాంతాలు పర్యటించి, భాధితులకు తక్షణ సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. అప్పటికి మహిళలకు ప్రత్యేకమైన జైళ్ళు లేకపోవడం, పలుకుబడి కలిగిన కుటుంబానికి చెందిన వారు కావడం మూలాన ఆమెను హయత్ నగర్ లోని బేగం గారి దేవిడిలో సకల సౌకర్యాలు కలిగిన రాజభవనంలో నిర్బంధించారు. దానికి ఆమె సంతోషించక తనతో పాటు అరెస్ట్ అయిన తక్కిన మహిళలకు ఎందుకు ఆ వసతులు కల్పించ లేదని ప్రశ్నించారు. చైనా యుద్ధ సమయంలో ఆమె తనకున్న విలువైన బంగారు ఆభరణాలను నేషనల్ డిఫెన్స్ ఫౌండేషన్ కు సమర్పించారు. భారతదేశం నుండి " క్రమబద్ధమైన బ్రిటీష్ ఉపసంహరణ" కోరుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నం దుకు ఆమె 1942 లో జైలు పాలైనారు. ఖాదీ గురించి గాంధీ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు, విదేశీ వస్తువులను బహిష్కరించడానికి కృషి సల్పారు. 1950లో పద్మజా నాయుడు భారత రాజ్యాంగ సభకు ఎన్నికై రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఆమె 1956 నుండి 1967 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా తల్లితో పాటు పనిచేసిన పద్మజ, 21 యేళ్ల వయసులోనే హైదరా బాదులో భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకురాలు అయ్యారు. స్వాతంత్ర్యానంతరం పద్మజా నాయుడు పార్లమెంటుకు ఎన్నికైనారు. కానీ అనారోగ్యం వల్ల రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న ఆమె ప్రజా జీవితంలో, స్వచ్ఛంద సేవలో ఔత్సాహికురాలై, ఆమె మానవ సంక్షేమ నిర్దేశిత, అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్‌క్రాస్ సొసైటీ తో సంబంధం కలిగి ఉండేది. బంగ్లాదేశ్ శరణార్థుల సహాయచర్య లప్పుడు భారత రెడ్ క్రాస్ సంస్థ ఛైర్ పర్సన్ గాను పని చేసి, ప్రముఖ పాత్ర పోషించారు. పద్మజా నాయుడుకు భారత్ సేవక్ సమాజ్, అఖిల భారత హస్తకళల బోర్డు, నెహ్రూ స్మారక నిధి వంటి సంస్థలతో అనుబంధం ఉండేది. 1961లో పద్మజ తన కవితా సంకలనం "ది ఫెదర్ ఆఫ్ డాన్" పేరుతో ప్రచురించారు. 1975లో పద్మజా నాయుడు స్మృత్యర్థం డార్జిలింగులోని జంతు ప్రదర్శన శాలను పద్మజా నాయుడు హిమాలయ జంతు ప్రదర్శన శాలగా మార్చగా, నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభో త్సవం చేశారు. పద్మజా నాయుడు తన తల్లి (సరోజిని నాయుడు) నివాసం ది గోల్డెన్ థ్రెషోల్డ్‌ను 1970 లలో హైదరాబాద్ విశ్వవిద్యా లయానికి (యుఒహెచ్) అప్పగించారు. భారతజాతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. పద్మజా నాయుడు 1975 మే 2న పరమపదించారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల

# లక్ష్యాన్ని చేరాలంటే పట్టుదల అవసరం



"ఒక లక్ష్యాన్ని చేరాలంటే పట్టుదల, నిరంతర కృషి, ఆత్మధృడ చిత్తం అవసరం.. ఎన్నో కష్టాలు ఎదురుకొని..తన లక్ష్యసాధనలో ఏమాత్రం అధైర్యపడక చివరికి ఈ ప్రపంచానికే వెలుగులు పంచిన ఒక స్త్రీ మూర్తి కథ..నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం ఈ స్త్రీ మూర్తి జీవితం! 1867 నవంబరు 7 పోలెండ్ రాజధానిలో ఒక ఉపాధ్యాయ కుటుంబంలో ఐదవ సంతానంగా పుట్టింది ఆ అమ్మాయి..చాలీ చాలని జీతాలప్పుడు..అదీగాక పోలెండు అప్పుడు రష్యా చేతిలో బానిసదేశం... కానీ ఆ పాపకు చదువంటే ప్రాణం.ఆమే ఐదవ యేటనే తల్లి,సోదరీ మరణించారు.అయినా చదువు మాత్రం మానలేదు..తను చదివిన స్కూల్‌లో ప్రథమస్థానం సాధించింది..ఇంతలో నాన బాధ్యత మరిచి త్రాగుడుకు బానిసై ఏటో వెళ్ళిపోయాడు...ఒక అక్క మెడిసిన్ చేస్తుంది...ఆర్థికసమస్యలు ప్రారంభమైనాయి. ధనవంతుల ఇండ్లలో పనికి చేరింది.. చిన్నపిల్లలకు ట్యూషన్ చెప్పసాగింది..వచ్చిన డబ్బును అతి జాగ్రత్తగా ఖర్చు చేసేది. ఆ డబ్బులోనే తన సోదరి చదువుకు పంపేది.తన చదువు కోసం కొంత దాసుకొనేది. చదవాలి సైన్సు సబ్జెక్ట్‌లో పరిశోధనలు చేయాలి. ఎలాగైనా చదువుకొనసాగించాలి. ఇదే ఆమె తపన.. తన 24 యేట కొంత డబ్బు దాసుకొని ఆస్ట్రియా లోని కాకో యూనివర్సిటిలో చేరాలని ప్రయత్నించగా స్త్రీలకు సైన్సులో ప్రవేశం లేదనే నిబంధనతో ఆమె కు సీటు నిరాకరించబ డింది. అయినా ధైర్యం కోల్పోలేదు..ఎలాగైనా ఫ్రాన్స్ వెళ్ళాలనుకుంది.. మొత్తానికి ఫ్రెంచ్ పౌరసత్వం పొంది, అతి కష్టం మీద ఫ్రాన్స్ లోని "సోబర్న్ యూనివర్సిటీలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీలతో డిగ్రీలో నైట్ కాలేజ్ స్టూడెంట్‌గా చేరింది.డబ్బులు కోసం పగలు ల్యాబ్ లేటరీలో పరికరాలు అమర్చే సహాయకరాలుగా పని చేసింది. బయట భోదకురాలుగా పనిచేసేది..అప్పుడే పియర్ క్యూరీ అనే లెక్చరర్ తో పరిచయం అయిందామెకు. ఆయన ఆమెలోని ప్రతిభను గుర్తించి తన ల్యాబ్‌లో పరిశోధనలకు అనుమతినిచ్చాడు. 1893లో మంచి మార్కులతో డిగ్రీ పూర్తి చేసింది. 1894 లో అదే కళాశాలలో పరిశోధన(డాక్టరేట్) కు హెన్రీ బెకరల్ దగ్గర చేరింది..ఆయన అప్పటికే రేడియోధార్మికతను కనుగొని దానిపై పరిశోధనలు చేస్తున్నాడు. ఇందులో ఈమె కూడా భాగస్వామ్యమైంది. ఫియరీక్యూరీ కూడా వీరితో కలిసాడు.1896 లో పియరీని వివాహం చేసుకున్నారు..1903 లో రేడియోధార్మికత పరిశోధలకై ఈ ముగ్గురికీ "నోబుల్ బహుమతి" వచ్చింది. 1906 లో పియరీక్యూరీ ఒక రోడ్ ప్రమాదంలో మరణించాడు..పిడుగులాంటి ఆ దుర్వార్త విని కుప్పకూలిందామె. అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు..ఆమె కళాశాల ఆమెకు అండగా నిలిచింది. పియరీక్యూరీ జాబ్ ఆమెకు ఇచ్చింది. ఫిజిక్స్‌కు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్‌గా నియమించింది. చరిత్రలో ఈ స్థానం దక్కిన తొలి మహిళ ఈమె. ఒక ప్రక్క జాబ్..పరిశోధనలు..మరొక ప్రక్క పిల్లల ఆలనా పాలనాలతో క్షణం తీరిక లేకుండా గడిపేది. యూరేనియం కంటే ఎక్కువ పవర్ ఫుల్ రేడియోధార్మికత కలిగిన ఫిచ్ బండ్ ను కనుగొనింది. తర్వాత కిరణాలపై పరిశోధన మొదలెట్టింది. 1911లో మళ్ళీ నోబుల్ బహుమతి పొందింది. ఇలా భౌతిక, రసాయన శాస్త్రాలలో నోబుల్ ప్రైజ్ పొందిన ఏకైక శాస్త్రవేత్త ఈమె..1914 లో మొదటి ప్రపంచయుద్ధంలో రేడియాలజిస్టుగా పనిచేసింది.. క్యాన్సర్ ను అదుపుచేసే రేడియోకణాలను కనుగొని ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచింది.తల్లిగా తన కూతుర్లిద్దరినీ ప్రయోజకవంతులను చేసింది.పెద్దకూతురు శాస్త్రవేత్తగా, చిన్న కూతురు సోషల్ వర్కర్‌గా పేరు గడించింది. తన కనుగొనిన ఒక మూలకానికి తన మాతృదేశమైన పోలెండ్ పేరు మీద "పోలోనియం" అనే పేరు పెట్టింది...అయితే ఏ క్యాన్సర్ నైతే జయించేందుకు కృషి చేసిందో ..ఆ క్యాన్సర్ కే 1934 లో బలైపోయింది.. ఈమె ఎవరో తెలుసా?? మారియా ఉరఫ్ మేరీ క్యూరీ..శాస్త్రపరిశోధనలో ఒక గొప్ప పరిశోధకరాలు. బానిసదేశంలో పుట్టి,కటిక దరిద్రం అనుభవించి, ఆయాగా పనిచేసి, ట్యూషన్స్ చెప్పి,తన లక్ష్యసాధనలో ఎన్నో అవాంతరాలను ఎదురుకొని చివరికి తన లక్ష్యాన్ని విజయవంతంగా అధిరోహించిన మహిళ. శాస్త్రవేత్తగానే కాదు ఒక తల్లిగా 100% విజయం సాధించిన ఆదర్శమహిళ!!

– సేనాధిపత్యం రమేష్

# మనిషి జీవితానికి ముఖ్య ఘట్టం పెళ్లి

**జీవితం సంతోషంగా సాగాలన్నా, నాశనమై పోవాలన్నా పెళ్లితోనే, జీవిత భాగస్వామితోనే సాధ్యం. అది ఆడైన, మగైనా......**



**మంచి భార్యగా ఉండాలంటే:** తనకంటూ ఒక కుటుంబం ఏర్పడింది అని గుర్తించాలి. ఒక కొత్త వ్యక్తుల మధ్యకు వెళ్తున్నాం కాబట్టి.... మన విలువలను పెంచుకోవాలన్నా, తగ్గించుకోవాలన్నా అణుకువగా ఉండడం అలవాటు చేసుకోవాలి. తన తల్లిదండ్రులతో సమానంగా అత్తమామలను చూసే విధంగా ఉండాలి. నా వాళ్ళు నీ వాళ్ళు అనే భేదాలు లేకుండా ఉండాలి. కష్టసుఖాల్లో ఎక్కువ కాలం తన వెంట ఉండేది భర్త అని గుర్తించాలి. ప్రేమను పంచడంలో భర్తకు ప్రత్యేక స్థానం ఉండాలి. నా భర్త నా పిల్లలు అనే స్వార్థం ఉండాలి. కానీ ఎదుటి వారిపట్ల ఇర్ష్యా భావం లేకుండా ఉండాలి. భర్తను ప్రేమించాలి ప్రేమించబడే విధంగా ప్రవర్తించాలి. ఇగోల కోసం జీవితాలు నాశనం చేసుకో కూడదు. **మంచి భర్తగా ఉండాలంటే.:::** భార్య అంటే బానిస కాదు. నిన్ను నమ్మి ఒక కొత్త వ్యక్తి నీ జీవితంలో అడుగుపెట్టింది అని గుర్తించాలి. ఆమె కష్టసుఖాల్లోనూ సమానంగా ఉండడానికి ప్రయత్నించాలి. నేనే ఇంటి యజమానిని అనే మనస్తత్వం ఉండకూడదు. భార్య ఇష్టాలను గుర్తించి వాటిని తీర్చాల్సిన పూర్తి బాధ్యత నీదే.... నువ్వే సర్వస్వం అని నమ్మి నీతో జీవి తాంతం ఉండడానికి వచ్చింది. నేను మగాణ్ణి అనే అహంకారం ఉండకూడదు. భార్య అంటే భర్తతో సగభాగం. అంతే కానీ బానిస కాదు అని గుర్తించాలి. నీ జీవితంలో ఎక్కువకాలం నీతో ఉండే ఏకైక వ్యక్తి భార్య. నువ్వు తనుకు ఎంత ప్రేమను పంచితే. అంతకు రెండింతలు నిన్ను ప్రేమిస్తుంది. ముఖ్యంగా నీ వంశ వృద్ధి కి కారణం స్త్రీ అది గుర్తించాలి.తన పుట్టింటి వారిన ందరినీ ఒదిలి నీకోసం వచ్చిందని గుర్తించాలి. ఆమె తల్చుకుంటే.... నీ కుటుంబాన్ని అందలం ఎక్కించగలదు. పాతాళా నికి తొక్కగలదు. సర్ధుకుపోయే మనస్తత్వాలు ఇరువురిలో ఉన్నప్పుడే... వారి కాపురం సంతోషంగా సాగిపోతూ...నలుగురిలో గౌరవం నిలబడుతుంది. లేదంటే....బజారున పడటం ఖాయం. **ముఖ్య విషయం:** ఒకరిపై ఒకరికి నమ్మకం ముఖ్యం. అలాగే ఎదుటివారు చెప్పే మాటల వలన కుటుంబాలే నాశనం అయిపోతున్నాయి. ఇది గుర్తించాలి.

# కృష్ణుడు అంటే... ప్రేమతత్వం

కృష్ణుడి జీవితమే ఒక మానవ జీవన అనుభవసారం.. మూర్తీభవించిన వ్యక్తిత్వ వికాసం..శ్రీకృష్ణుని రూపం నల్లనిది.. మనసు మాత్రం వెన్న పూసలా తెల్లనిది.. దేనికీ భయపడని వ్యక్తిత్వంతో చేపట్టిన ప్రతీ పనిలోనూ విజయం సాధించాడు.. నమ్మిన వారికి కొండంత అండగా నిలిచాడు. అసలు కృష్ణుడంటేనే అలౌకిక ఆనందానికి ప్రతిరూపం.. సచ్చిదానంద రూపం.. సత్‌చిత్ ఆనంద స్వరూపం.. పాపాల్ని నాశనం చేసేదే కృష్ణ తత్వం.. కృష్ణుడి పేరు తలుచుకుంటేనే అమరత్వం సిద్ధిస్తుంది.. జవసత్వాలు ఉట్టి పడతాయి.. కృష్ణ నామం కర్ణపేయంగా ఉంటుంది. పురాణాలలోను, తాత్త్విక గ్రంథాల లోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజా సాంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా భావిస్తుంటారు, చిత్రీకరిస్తుంటారు. చిలిపి బాలునిగాను, పశువులకాపరిగాను, రాధా గోపికా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగా ను, గోపికల మనసు దొచుకున్న వాడిగాను, యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్త్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగాను ఇలా బహువి ధాలుగా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం చిత్రీకరింపబడినాయి. కాని ఆ శ్రీకృష్ణుని గురించి ఇంకా ఎన్నో విశేషాలు తెలుసుకోవలసినవి మిగిలిపోతూనే ఉంటాయి, ఉన్నాయి.వెన్న ముద్దల దొంగ...ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగిలిస్తూ వెన్న దొంగగా ముద్రవేసుకున్నాడు. అలా వెన్న ముద్దల దొంగతనంలో మానవులకు అందని దేవరహస్యం ఉందట. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెపుతుంటారు మన పెద్దలు. తన భక్తుల మనసులోని అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడం కోసమే కన్నయ్య వెన్న తినేవాడు.అంతా క్రిష్ణమయం... కృష్ణ తత్వం చదివిన వారికి నిజమైన ప్రేమ తత్వం తెలుస్తుంది. కాలానికి ప్రతీకగా శ్రీకృష్ణుడు నెమలి పించాన్ని ధరిస్తాడు...కన్నయ్య వేణువును విడిచిపెట్టి క్షణం కూడా ఉండలేడు. వేణువు, మాధవుల అనుబంధం ఎంత గొప్పదంటే చివరకు గోపికలు కూడా వేణువును చూసి అసూయపొందారు. కన్నయ్య తమ కన్నా వేణువునే ఎక్కువగా ఆదరిస్తున్నాడని అలిగారు. వాళ్ళందరు కలిసి వేణువుని అడిగితే ఇలా అందట... 'నన్ను నేను గోపయ్యకు అర్పించుకున్నాను. నాలో ఏమీ లేదు. అంతా డొల్ల' అంది. నిజమే! వేణువు అంతా శూన్యం. అంటే, పరిపూర్ణతకు చిహ్నం. మానవుడు అందుకోవాల్సిన మహత్తరమైన ఆధ్యాత్మిక సందేశాన్ని వేణువు అందిస్తుంది.



నేను, నాది అనే వాటికి మనిషి దూరం కావాలి. తాను తానుగా మిగలాలి. తన స్వచ్ఛమైన మనస్సును మాధవుడికి అర్పించాలి. అలాంటి మనసున్న మనుషుల్ని పరమాత్మ అక్కున చేర్చుకుంటాడు. వ్యాసమహర్షి శ్రీభాగవతంలో రుతువర్ణన చేస్తూ... 'కృష్ణమేఘం' అన్న మాట వాడారు. ఆ మేఘం వెంట వచ్చే మెరుపు కృష్ణయ్య చిరునవ్వేనట! మధురాధిపతే అఖిలం మధురం! కృష్ణుడు మధురకే కాదు, ప్రేమ మాధుర్యానికీ అధిపతి. మొత్తం మీద చెప్పాలంటే శ్రీకృష్ణుడు అంటే ఆనందతత్వం ప్రేమతత్వం స్నేహతత్వం ప్రకృతితత్వం నాయకత్వం నీవే తల్లివి దండ్రివి నీవే నా తోడు నీడ! నీవే సఖుడౌనీవే గురుడవు దైవమునీవే నా పతియు గతియు! నిజముగ కృష్ణా..

3 ఆంధ్రపత్రిక
ఎన్టీఆర్ - కృష్ణా జిల్లాలు
ఆదివారం 17 నవంబరు 2024

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్ట అమలుకు కృషి

- క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా



**విజయవాడ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** ఎన్‌టీఆర్ జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ, పీఎన్‌డీటీ) చట్టం పటిష్టంగా అమలయ్యేలా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అల్ట్రా సౌండ్ స్కానింగ్ ప్రక్రియ దుర్వినియోగం కాకుండా పటిష్ట నిఘా కొనసాగించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సూచించారు.శనివారం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశంతో పాటు ఏఆర్‌టీ, సరోగసీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో చట్టం అమల్లో భాగంగా చేపడుతున్న పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు, డెకాయి ఆపరేషన్లపై సమీక్షించి, ఈ కార్యక్రమాలను పటిష్టంగా కొనసాగించాలని సూచించారు. సమావేశంలో జిల్లాలో కొత్తగా 4 స్కానింగ్ సెంటర్లు ఏర్పాటుచేసేందుకు అందిన దరఖాస్తులతో పాటు రెన్యువల్‌కు సంబంధించిన 5 దరఖాస్తులు, సవరణలకు సంబంధించిన 4 దరఖాస్తులు, పెనాల్టీకి సంబంధించిన 8 ప్రతిపాదనలను కమిటీ ఆమోదించింది. అదేవిధంగా అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) లెవెల్-1కు సంబంధించి ఒకటి, లెవెల్-2కు సంబంధించి 6, ఏఆర్‌టీ బ్యాంక్‌కు సంబంధించి 2 దరఖాస్తులపై చర్చించి, ఆమోదించడం జరిగింది. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రేష్మి, ఐవీఎఫ్ స్పెషలిస్టు డా. పద్మజ, ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు పూర్తి భరోసా

- అధికారులు పటిష్ట సమన్వయంతో క్రియాశీలంగా పనిచేయాలి
- విజయవాడ డివిజన్ పరిధిలో 45 కొనుగోలు కేంద్రాలు
- ధాన్యం సేకరణ విధానంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి
- విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య



**విజయవాడ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** రైతు శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలులో అధికారులు పటిష్ట సమన్వయంతో క్రియాశీలంగా పనిచేయాలని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య అన్నారు.శనివారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డీవో చైతన్య.. ఖరీఫ్ (2024-25) ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాలు, వ్యవసాయం, రెవెన్యూ, మార్కెటింగ్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. పంట కోతలు, ధాన్యం దిగుబడులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సిబ్బందికి శిక్షణ, ధాన్యం రవాణా, మిల్లులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ రైతుల క్షేమాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో (ఆర్‌ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ కేంద్రాలపై వీపీఏలు వంటి క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, ధాన్యం నాణ్యతా ప్రమాణాల గురించి వివరించాలన్నారు. వివరాలతో కూడిన పోస్టర్లను కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు.పంట కోతలపై పూర్తి అవగాహన ఉంటుంది కాబట్టి అందుకు తగ్గట్లు ప్రణాళికాయుత ఏర్పాట్లతో కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా పనిచేయాలన్నారు. ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది అనేది లేకుండా సేవలందించాలన్నారు. ఒకవేళ ఆర్ఎస్‌కే ద్వారా కాకుండా ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మాలనుకుంటే రైతులు ఆ వివరాలను ఆర్ఎస్‌కేలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఇలాంటి రైతుల పేరుతో మరొకరు ధాన్యం విక్రయించకుండా దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఈ వివరాలు దోహదం చేస్తాయన్నారు. ఈ విషయంపైనా సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఇప్పటికే పరిహారం అందించడం జరిగిందని.. అదే విధంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు విజయవాడ డివిజన్ పరిధిలో 45 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 7, విజయవాడ రూరల్‌లో 15, మైలవరంలో 12, జి.కొండూరులో 10, విజయవాడ నార్త్ మండలంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేంద్రాల్లో సిబ్బందితో పాటు ఎక్విప్‌మెంట్, గోనె సంచులు అన్నీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సాధారణ రకం (కామన్) క్వింటాకు రూ. 2,300, 75 కిలోలకు రూ. 1,725 అదేవిధంగా గ్రేడ్-ఎ రకం క్వింటాకు రూ. 2,320, 75 కిలోలకు రూ. 1,740 కనీస మద్దతు ధరగా ఉందని వివరించారు. షెడ్యూలింగ్ ప్రకారం గోనె సంచులు, రవాణా వాహనాలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని.. ప్రతి కేంద్రంలో రెండు చొప్పున హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ రైతే గోనె సంచులుగానీ, హమాలీలుగానీ, రవాణాగానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆ సొమ్మును ధాన్యం సొమ్ముతో సహా రైతు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. మిల్లు సామర్థ్యానికి అనుగుణంగా ప్రణాళికతో ధాన్యాన్ని రవాణా చేయడం వల్ల అన్‌లోడింగ్‌లో జాప్యం జరక్కుండా చూడొచ్చన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసిన 48 గంటల్లో రైతు ఖాతాకి సొమ్ము జమవుతుందని.. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కస్టోడియన్ అధికారులు, టెక్నికల్ సిబ్బంది.. ఇలా ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. రైతుల సహాయార్థం జిల్లాస్థాయిలో కంట్రోల్ రూం నంబరు (7702003571) అందుబాటులో ఉందని ఆర్‌డీవో తెలిపారు.సమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ తోట వెంకట సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఎంవీ ఇన్‌స్పెక్టర్ ఆర్.ప్రవీణ్‌తో పాటు తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, సహకార, మార్కెటింగ్ అధికారులు, వీపీఏలు తదితరులు పాల్గొన్నారు.

# గౌతంరెడ్డిని పార్టీ నుంచి వెంటనే బహిష్కరించాలి

**విజయవాడ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;**విజయవాడ గాంధీనగర సర్‌లోని కార్యాలయంలో ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ శనివారం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆస్తి కాజేసిన కేసులో హత్యాయత్నం ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నాయకుడు గౌతంరెడ్డిని ఆ పార్టీ నుంచి వెంటనే బహిష్కరించాలి. ప్రజల ఆస్తులను కబ్జాచేయడం, హత్యారోపణలతో పాటు 42కేసులున్న వ్యక్తిని వైసీపీ అగ్రనాయ కుడు అంబటి రాంబాబు, ఆ పార్టీకి చెందిన ఇతర నాయకులు వెనకేసుకురావడం అత్యంత దురదృష్టకరం. ఇప్పటికైనా కళ్లు తెరిచి ఆ పార్టీ ఆయన్ను వెంటనే బహిష్కరించాలి. ఇక రెవిన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి ఆయన అక్రమం సంపాదించిన ఆస్తులను జప్తు చేయాలి, గూండా యాక్ట్ పెట్టాలి. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసే అవకాశం లేకుండా బార్ కౌన్సిల్ నుంచి ఆయన్ను బహిష్కరించాలి. ఈ మేరకు చర్యలు చేపట్టాల్సిందిగా విజయవాడ సీపీ గారిని కోరుతున్నాం. ఇక వైసీపీకి చెందిన సోషల్ మీడియా మాఫియాపై పోలీసులు చర్యలు తీసుకోవడం హర్షదాయకం. అయితే వారికి అండగా ఉంటానంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ చెప్పడం సిగ్గుచేటు. తన తల్లి గారు, స్వయాన సోదరి%యి%ట్నన మా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు గౌరవ షర్మిలగారిపైన, ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులపైన చెప్పరాని భాషతో సోషల్ మీడియా పోస్టులు పెట్టిన వర్రా రవీందర్‌రెడ్డి లాంటి నీచులను పోలీసులు అరెస్టు చేస్తే తప్పేంటి? వీరిని తమ పార్టీవారుగా చెప్పుకోడానికి సిగ్గయినా ఉండాలి కదా... ఇలాంటి వారిని ప్రభుత్వం ఉపేక్షించాల్సిన అవసరం లేదు. వీరందరినీ అరెస్టు చేసిన సత్వర విచారణ జరిపి... జైలు శిక్షలు పడేలా చేయాలి. అంతేకాదు వీరిని సమర్థిస్తున్నవారిపై కూడా కేసులు పెట్టాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లలో అనేక కుంభకోణాలకు పాల్పడి... వందల, వేల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టినట్లు ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి నుంచి మొదలు కొని వైసీపీ ముఖ్యనాయకులపై పత్రికల్లో కథనాలు వస్తుంటే చంద్ర బాబు ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. తక్షణం వీరిపై కేసులు పెట్టి అరెస్టు చేయాలి. లూటీ చేసిన ప్రజాధనాన్ని స్వాధీనం చేసుకోవాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి అక్రమాల నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉంది. ఇకపోతే ఇటీవల బెజవాడ వరద బీభత్సంతో పాటు ఇతరత్రా ఆర్థిక కారణాలను సాకుగా చూపుతూ ... గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి రాష్ట్రంలో వసూలయ్యే జీఎస్టీపై 1% సర్‌ఛార్జి వసూలు చేసుకునేందుకు అనుమతించాలని కోరడం బాధాకరం. బెజవాడతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో సంభవించిన వరదనష్టాలకు కేంద్రం నుంచి ప్రత్యేకంగా వెయ్యి కోట్ల పైచిలుకు సాయం అందడంతోపాటు పెద్ద ఎత్తున విరాళాలు కూడా వచ్చాయి. అది ముగిసిన అంశం. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ఇతర ప్రయోజనాల రాబట్టవలసిన సీఎం... ఈ విధంగా అదనపు భారాలు వేస్తే తట్టుకునే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు. ఈ నిర్ణయం వల్ల వర్తక, వాణిజ్య రంగాలపై రూ.600 కోట్ల పైచిలుకు అదనపు భారం పడుతుంది. అది అంతిమంగా ప్రజలపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే 17వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాలు వెయ్యడం ప్రజలను కుంగదీసింది. ఈ రెండు నిర్ణయాల్ని ఉపసంహరించుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇక అసెంబ్లీ ఎన్నికలు జరిగే మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల్లో మా పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ విస్తృత ప్రచారం చేస్తున్నారు. అనేక సభల్లో బలమైన ప్రసంగాలు చేస్తూ... ప్రజలను ఆకట్టుకుంటున్నారు. అయితే ఆయన హెలికాప్టర్‌లో ఎక్కి కూర్చున్న తర్వాత హెలికాప్టర్‌కు అనుమతివ్వకుండా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆపేయడం జరిగింది. ఇది కచ్చితంగా బీజేపీ కుట్రే. దీనిని ఏపీసీసీ తీవ్రంగా ఖండిస్తోంది. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీసీసీ తరఫున డిమాండ్ చేస్తున్నాం

# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి విమానాలను 45% పెంచిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్



**విజయవాడ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ శీతాకాలపు షెడ్యూల్‌లోహైదరాబాద్, విజయవాడ మరియు విశాఖపట్నం నుండి వారానికి దాదాపు 250 విమానాలు ఉన్నాయి.విజయవాడ: 16-నవంబర్-2024, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తమ శీతాకాల షెడ్యూల్‌లోభాగంగా హైదరాబాద్, విజయవాడ మరియు విశాఖపట్నం నుండి తమ విమానకార్యకలాపాలను గణనీయంగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నగరాల నుండి తమ సేవలను ఈ ఎయిర్‌లైన్ విస్తరించింది, గత శీతాకాలంలో వారానికి 173 వీక్లీ విమానాల నుండి ఈ సీజన్‌లో విమానాల సంఖ్యను 250కిపెంచింది. తద్వారా గణనీయంగా 45% వృద్ధిని ఇది నమోదు చేసింది. ఈ విస్తరణలో భాగంగాహైదరాబాద్‌ను గ్వాలియర్‌తో మరియు విశాఖపట్నంను విజయవాడతో కలిపే కొత్త ప్రత్యక్షమార్గాలు ఉన్నాయి, అలాగే హైదరాబాద్ నుండి బెంగళూరు మరియు కొచ్చికివెళ్లే మార్గాల్లో ఫ్రీక్వెన్సీలు పెరిగాయి.తెలంగాణ మరియు ఆంధ్రా ప్రాంతాల నుండి విమాన కార్యకలాపాలపెరుగుదలపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ డాక్టర్ అంకుర్ గార్గ్ మాట్లాడుతూ, "ఈ నగరాల నుండి మా కార్యకలాపాలనుపెంచడం ద్వారా, మేము ఈప్రాంతం పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము, మరింతప్రభావవంతంగా భారతదేశం మరియు మధ్యప్రాచ్యం తో అనుసంధానిస్తున్నాము. దాదాపు 200 వీక్లీ విమానాలతో హైదరాబాద్ మా నెట్‌వర్క్‌లోమూడవ అతిపెద్ద స్టేషన్‌గా నిలుస్తోంది. హైదరాబాద్ నుండి 17 దేశీయ గమ్యస్థానాలకు మరియు సౌదీ అరేబియాలోని మూడు ప్రధాన విమానాశ్రయాలకు మాప్రత్యక్ష విమానాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ లలో కొత్త అవకాశాలను తెరిచాయి. విజయవాడనుండి అంతర్జాతీయ విమానాలను అందిస్తున్న ఏకైక విమానయాన సంస్థగా మేముగర్విస్తున్నాము, మాఅతిథులకు ఎక్కువ సౌలభ్యం మరియు సౌకర్యాన్ని అందించగలుగుతున్నాము. అదనంగా, కలంకారి-ప్రేరేపితలివరీని కలిగి ఉన్న మా కొత్త విమానం తెలుగు మాట్లాడే ప్రాంతం యొక్క గొప్పసాంస్కృతిక వారసత్వాన్ని వేడుక జరుపుకోవడం పట్ల మా అంకితభావాన్ని నొక్కిచెబుతుంది. మరింత ముందుకువెళుతున్నప్పుడు, మేము ఈప్రాంతాలను భారతదేశంలో మరియు వెలుపల తక్కువ కనెక్ట్ చేయబడిన మార్కెట్‌లను కనెక్ట్ చేయడానికి కొత్త మార్గాలనుపరిచయం చేస్తూనే ఉంటాము.." అని అన్నారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ శీతాకాలపు షెడ్యూల్, తమ విస్తరిస్తున్న నెట్‌వర్క్‌లో భాగంగా, ఇప్పుడు 90 విమానాలను కలిగి ఉన్న ఎయిర్‌లైన్ యొక్క పెరుగుతున్న ఫ్లీట్ మద్దతుతో గత సంవత్సరం నుండి 30% పెరిగింది. ఈ శీతాకాలంలో, ఎయిర్‌లైన్ 400 కంటే ఎక్కువ రోజువారీ విమానాలను నడుపుతుంది, గతసంవత్సరం ఇదే కాలంలో 325 రోజువారీ విమానాలను నడిపింది. వృద్ధి చేసినషెడ్యూల్‌లో చెన్నై - గోవా, చెన్నై - జైపూర్, చెన్నై -పూణే, ఢిల్లీ - ఇండోర్ మరియు కొచ్చి - పూణే వంటి కొత్తరూట్‌లు ఉన్నాయి. అదనంగా, ఎయిర్‌లైన్ రెండు కొత్త గమ్యస్థానాలకు, జమ్మూ మరియుశ్రీ విజయ పురం (పోర్ట్ బ్లెయిర్)కి డిసెంబర్ 1,2024 నుండి కార్యకలాపాలు ప్రారంభించనుంది. అబుదాబి, రస్అల్-ఖైమా మరియు మస్కట్‌లను కలుపుతూ అంతర్జాతీయ మార్గాల్లో విమానాల ఫ్రీక్వెన్సీకూడా పెరిగింది.

**హైదరాబాద్ నుండి:** ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్నుండి దాదాపు 200 వీక్లి విమానాలనునడుపుతోంది.అవి బాగ్‌డోగ్రా, బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, గోవా, గౌహతి, గ్వాలియర్, జైపూర్, కొచ్చి, కోల్‌కతా, లక్నో, శ్రీనగర్, సూరత్, తిరువనంతపురం, వారణాసి , విజయవాడ, మరియు విశాఖపట్నంతో సహా 17 దేశీయ గమ్యస్థానాలకు నేరుగా కలుపుతుంది. మరియు మూడు అంతర్జాతీయ గమ్యస్థానాలు: దమ్మామ్, జెడ్డామరియు రియాద్ లకు సైతం తమ విమానాలను నడుపుతుంది.అదనంగా, ఎయిర్‌లైన్ 12 దేశీయ గమ్యస్థానాలకు వన్-స్టాప్ కనెక్టివిటీని అందిస్తుంది. అవి అగర్తల, అయోధ్య, ఢిల్లీ, ఇంఫాల్, ఇండోర్, కన్నూర్, కోజికోడ్, మంగళూరు, ముంబై, పూణే, రాంచీ, శ్రీవిజయపురం (పోర్ట్ బ్లెయిర్) మరియు అబుదా బితో సహా తొమ్మిది అంతర్జాతీయ గమ్యస్థానాలలో బహ్రెయిన్, దోహా, దుబాయ్, కువైట్, మస్కట్, రస్అల్-ఖైమా, షార్జా మరియు సింగపూర్ ఉన్నాయి.

**విజయవాడ నుండి:** ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విజయవాడ నుండి 23 వీక్లీ విమానాలను నడుపుతుంది, నేరుగా మూడు దేశీయ గమ్యస్థానాలకు కనెక్ట్ చేస్తుంది:బెంగళూరు, హైదరాబాద్ మరియు విశాఖపట్నం మరియు ఒక అంతర్జాతీయగమ్యస్థానం: షార్జా లను కలుపుతుంది. వీటితో పాటుగా 15 దేశీయ గమ్యస్థానాలకు - బాగ్డోగ్రా, భువనేశ్వర్, చెన్నై, ఢిల్లీ, గోవా, జైపూర్, కొచ్చి, కోజికోడ్, లక్నో, మంగళూరు, ముంబై, పూణే, శ్రీనగర్, తిరువనంతపురం మరియు వారణాసిలను ఈ ఎయిర్‌లైన్ వన్-స్టాప్ కనెక్టివిటీనికూడా అందిస్తుంది.

**విశాఖపట్నం నుండి:** ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నంనుండి 28 వీక్లి విమానాలను నడుపుతుంది, నేరుగా మూడు దేశీయ గమ్యస్థానాలు : బెంగళూరు, హైదరాబాద్ మరియు విజయవాడ లను కనెక్ట్ చేస్తుంది ఎయిర్‌లైన్ 21 దేశీయ గమ్యస్థానాలకు వన్-స్టాప్ కనెక్టివిటీని అందిస్తుంది. అవి... అయోధ్య, బాగ్‌డోగ్రా, భువనేశ్వర్, చెన్నై, ఢిల్లీ, గోవా, గౌహతి, గ్వాలియర్, ఇండోర్, జైపూర్, కొచ్చి, కోల్‌కతా, కోజికోడ్, లక్నో, ముంబై, పూణే, శ్రీనగర్, శ్రీవిజయపురం, సూరత్, తిరువనంతపురం మరియు వారణాసి. అలాగే దమ్మామ్, జెడ్డా మరియు రియాద్‌తో సహా మూడు అంతర్జాతీయగమ్యస్థానాలకు సైతం వన్-స్టాప్కనెక్టివిటీని అందిస్తుంది.

## పరివర్తనల ద్వారా నడిచే రేబాన్ చేంజ్ ఆవిష్కరణ



**విశాఖపట్నం నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** కాంతివంతమైన ఫ్రేమ్ ని లైట్ తో మార్పు చేసేందుకు పరివర్తనల ద్వారా నడిచే రే బాన్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. నూతన టెక్నాలజీ తో సమయం లేని డిజైన్‌ని సృష్టించడం రేబాన్ మొదలుపెట్టిందన్నారు. రేబాన్ యొక్క మార్పు కాంతి మీద ఆధరపడి పెద్ద మార్పు ని అందిస్తున్నాయని, యువి కాంతికి బహిర్గతం అయినప్పుడు ఫ్రేములు వాటి రంగుల టోన్ ని సద్దుబాటు చేసుకోగలవు అలా అవి లోపల, బయట వాతావరణంలో విభిన్నమైన లుక్ ని సృష్టించగలవన్నారు. రేబాన్ మార్పు సహజమైన వే ఫరర్ మీద దాని బంధువు మీద విప్లవాత్మకమైన మార్పు ని అందిస్తుందని, వే ఫరర్ ఓవల్, సూర్య ఆప్టికల్ స్టైల్స్ లో విభిన్నమైన నమూనా వర్ణద్రవ్యాలలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## నగరంలో 25వ ఏప్రిలియా ఆర్ఎస్457ను డెలివరీ చేసిన ఇన్నోవియా మోటర్స్



**విజయవాడ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** పియాజియో ఇండియా యొక్క ప్రతిష్టాత్మక ద్విచక్ర వాహన బ్రాండ్‌లు వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత రిటైలర్ అయిన ఇన్నోవియా మోటర్స్, బెంజ్ సర్కిల్‌లోని తమ ప్రీమియం షోరూమ్‌లో నగరంలోని 25వ ఏప్రిలియా ఆర్ఎస్457ని వలిశెట్టి వెంకటేష్‌కి డెలివరీ చేసింది. ఈ వాహనాన్ని ఇన్నోవియా మోటర్స్ సీఈవో ఎ. వినోద్ రెడ్డితో కలిసి ఎస్‌బీఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బాబురావు ఆయనకు అందజేశారు. ఏప్రిలియా ఆర్ఎస్457 రేసింగ్ స్ట్రిప్స్, ఒపలెసెంట్ లైట్, ప్రిస్మాటిక్ డార్క్ అనే మూడు విభిన్న రంగులతో వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో రూ. 4.11 లక్షల ఎక్స్ షోరూమ్ ధరను ఇది కలిగివుంది.

# జానపద గేయ సాహిత్యంపై ప్రసంగకర్తగా దేవులపల్లి పద్మజ



**విజయవాడ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా. మరియూ ఆంధ్ర కళావేదిక, ఖతార్, దోహాలో నిర్వహిస్తున్న, ద 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు విశాఖపట్నానికి చెందిన సాహితీవేత్త, విద్యావేత్త, డాక్టర్ దేవులపల్లి పద్మజకు, జానపద గేయ సాహిత్యంపై ప్రసంగకర్తగా ఆహ్వానించడం జరిగింది. మధ్యప్రాచ్యదేశాలలో నివసిస్తున్న వారి సాహిత్యాభిమానానికి ప్రపంచ వ్యాప్త గుర్తింపుగా ప్రప్రథమంగా దోహా, ఖతార్ దేశంలో లో నిర్వహిస్తున్న తెలుగు భాషా సాహిత్యాల సదస్సు. ఇటువంటి సభకు ఆహ్వానం, అక్కడ ప్రసంగించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని రచయిత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సదస్సు కు భారత మాజీ ఉప రాష్ట్రపతివర్యులు వెంకయ్యానాయుడు గారు ప్రధాన అతిథి గా వేంచేస్తున్నారు. ఆచార్య లక్ష్మీ ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్ గేయ రచయిత డాక్టర్ జొన్నవిత్తుల, మరియు భువనచంద్రగారూ తెలుగు రాష్ట్రాల నుంచి కొంతమంది ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంలో డాక్టర్ పద్మజ ను సహ అధ్యాపకులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలియజేశాస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో డాక్టర్ పొదిలి ప్రసాద్ సేవలు అద్భుతం

- జన చైతన్య వేదిక



**గుంటూరు, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు గాను సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం కోసం 15 ఏళ్ల క్రితమే ఐదు కోట్లు విరాళం అందించి దాతృత్వాన్ని చాటుకున్న డా.ఎంపొదిలి ప్రసాద్ ఈనెల 16వ తేదీ గుంటూరులోని జనచైతన్య వేదిక కార్యాలయాన్ని సందర్శించి, తన అనుభవాలను పంచుకున్నారు. డా.ఎంపొదిలి ప్రసాద్ సూపర్ స్పెషాలిటీ బ్లాక్ పైన మరో రెండంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం లభించిందని, వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులు సమకూర్చుకోగలిగామని తెలిపారు. జింఖానా సంస్థ సహకారంతో మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం నిర్మాణానికి ప్రవాసాంధ్ర వైద్యులు 100 కోట్ల రూపాయల విరాళాలు అందించారని, త్వరలో ప్రారంభించుకోగలుగుతున్నామని, తద్వారా పేద గర్భిణీ స్త్రీలకు, శిశువులకు ఆధునిక వైద్యం అందించగలమని సంతోషాన్ని వ్యక్త పరిచారు. డాక్టర్ వెనిగళ్ళ బాల భాస్కరరావు, డా.ఎపి.వి. హనుమంతరావుల సమన్వయంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిని జింఖానా నిధులతో మరింతగా అభివృద్ధి చేసుకోగలమని ధీమా వ్యక్తం చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లడం తన జీవిత లక్ష్యమని వివరించారు. బొంగరాలబీడులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఆరు ఎకరాల స్థలానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో ప్రహరీ గోడ నిర్మించి, భవిష్యత్తులో రోగులకు మరింత సేవలందించడానికి ఉపయోగించాలనే సంకల్పాన్ని స్వాగతించారు. జనచైతన్య వేదిక కార్యాలయానికి డాక్టర్ పొదిలి ప్రసాద్ విచ్చేసిన సందర్భంగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, కొండవీటి కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తదితరులు సాదరంగా స్వాగతించి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు యనమదల విద్యార్థుల విజయభేరి



**నూజివీడు నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** మాజివీడు మండలం యనమదల జిల్లా పరిషన్ హైస్కూల్ విద్యార్థులు కృష్ణా జిల్లా గుందూరు హై స్కూల్ లో ఈ నెల 13వ తేదీన జరిగినట్టి వంటి జిల్లాస్థాయి సీనియర్ త్రోబాల్ పోటీలలో ఉమ్మడి కృష్ణా జిల్లా తరుపున పాల్గొని ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఎస్. నా గరాజు పి.డి. టీవి . నాంగేశ్వరరావు తెలియ పర్చారు. పై క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు జాజుల, మనోజ్ కుమార్ 9వ తరగతి, నక్కా. అజయ్ బాబు 9వతరగతి. వీరు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లా తరుపున పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను ఆ పాఠశాల ప్రధానపాధ్యాయులు ఎం ఎస్ నాగరాజు మరియు ఉపాధ్యాయిని, ఉపాధానయులు, విద్యా కమిటీ చైర్మన్ పల్లగాని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ వరికూటి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పల్లెర్లమూడి రామోజీరావు మరియు గ్రామస్థులు వారి ఆశీస్సులు తెలిపారు. తర్ఫీదు నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుని అభినందించారు.

# ఇది కదా అభిమానం అంటే.!

### కలెక్టర్ పై అభిమానాన్ని ప్రదర్శించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**మచిలీపట్నం నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) ;** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పై అభిమానాన్ని ప్రదర్శించారు.పెన్సిల్‌తో బాలాజీ చిత్రపటాన్ని తన అభిమానాన్ని చాటుకున్నారు. ఉంగుటూరు మండలంలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్న పులవర్తి ఎలీషా అనే ఉపాధ్యాయుడు కలెక్టర్ బాలాజీ చిత్రపటాన్ని పెన్సిల్ తో గీసి శుక్రవారం ఎస్సీ,ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ తో కలసి అందజేశారు. జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి బాలాజీ తరచూ ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ,పిల్లలతో కలిసి భోజనం చేస్తూ,వాళ్ళతో మమేకమై చదువు యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ,ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వటం లాంటి బృహత్తర కార్యక్రమములు చేపడుతూ ప్రజా మన్ననలు పొందుతున్నారు.అలాంటి కలెక్టర్ పై తనకు మరింత అభిమానం, గౌరవం పెరిగి కలెక్టర్ చిత్రపటాన్ని గీయాలి అనే సంకల్పం కలిగిందని ఉపాధ్యాయుడు ఎలీషా తెలిపారు. ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటిస్తూ,అధికారదర్పం ప్రదర్శించకుండా ఉద్యోగులను ప్రోత్సహిస్తూ వాళ్ళను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహిస్తే ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజల మన్ననలు పొందుతూ వారి మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విధి నిర్వహణలో ఉద్యోగులకు ఆదర్శనీయంగా ఉంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పులవర్తి ఎలీషాకు కలెక్టర్ డీకే బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను బ్రతకనిద్దాం



**కలిదిండి నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం కోరుకొల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో ( ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను బ్రతకనిద్దాం) కార్యక్రమం జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి బట్టు లీలా కనక దుర్గామహేష్, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో 8,9,10 తరగతులు బాలికలకు బాల్యవివాహాలు, చేయకూడదు, చేసుకోకూడదు. మిషన్ శక్తి వన్ స్టాప్ సెంటర్ల గురించి గుడ్ టచ్,బ్యాడ్ టచ్ల గురించి అవగాహనా బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించడం జరిగింది. ముఖ్యముగా ఆడ పిల్లలు సమాజములో ఎలా మెసులుకోవాలో ఏదైనా ఇబ్బంది వస్తే తక్షణం ఎలా స్పందించాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ భూపతి సుందరమ్మ హెల్త్ సూపర్వైజర్ సాల్మ గ్లోరీ సచివాలయ మహిళా పోలీసులు దుర్గా సుధా కోరుకొల్లు ఆవకూరు కొచ్చర్ల అంగన్వాడి టీచర్లు పాల్గొని అవగాహన కల్పించడం జరిగింది.

## లంక గ్రామాల కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మాట్లాడిన పి.గన్నవరం ఎమ్మెల్యే



**అయినవిల్లి , నవంబర్16 (ఆంధ్రపత్రిక) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీ మ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో భాగంగా పీ.గన్నవరం నియోజవర్గ యొక్క సమస్యలను అసెంబ్లీ స్పీకర్‌కు వివరించినారు.గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నదీ పరివాహక ప్రాంతంలో తన నియో జకవర్గంలో నాలుగు మండలాలు కలవని, గోదావరి వరదల సమయంలో ఎంతో విలువైన భూములు గోదావరి నది గర్భంలో కలిసిపోవుచున్నవని, దీని వలన భూమి యజమానులకు ఎటువంటి నష్టపరిహారము పొందడం లేదని, ముఖ్యంగా గౌతమి, వశిష్ట, వైనతేయ గా తన నియోజకవర్గంలో గోదావరి నది ప్రవహిస్తున్నదని ,వైనతేయ నదిపై గంటి పెదపూడి గ్రామం వద్ద వంతెన నిర్మాణము చేయడం వలన నాలుగు గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గత ప్రభుత్వంలో నదిపై వంతెన నిర్మాణం చేయుటకు 49 కోట్లు రూపాయలు శాంక్షన్ కాబడినదని, ఇప్పటివరకు ఏ విధమైన నిధులు విడుదల చేయలేదని, నిధులు విడుదల చేసి, వంతెన నిర్మాణం పూర్తి చేసినచో గోదావరి వరదల సమయంలో నాలుగు లంక గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అదేవిధంగా మామిడికుదురు మండలంలో అప్పనపల్లి కాజ్వే, అయినవిల్లి మండలంలో ముక్తేశ్వరం కాజ్వే గోదావరి వరదలకు ప్రతి సంవత్సరము వరద నీటితో ముంపుకు గురి కావడం వలన ఆయా గ్రామ ప్రజలు ఇతర గ్రామాలతో సంబంధం లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి రెండు కాజ్వేలను ను పూర్తి చేసి ఎప్పటినుండో ఆయా గ్రామాల ప్రజల కలలను నిజం చేయాలని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరుతూ ప్రసంగించినారు. ఈరోజు అసెంబ్లీ సమావేశంలో పి .గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లంక గ్రామాల యొక్క సమస్యలపై మాట్లాడినందుకు లంక గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసినారు.

### లంక గ్రామ సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యేకి ధన్య వాదములు తెలిపిన వీరవల్లిపాలెం సర్పంచ్




**అయినవిల్లి , నవంబర్16 (ఆంధ్రపత్రిక) :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశ చర్చల్లో భాగంగా పి.గన్నవరం నియోజక వర్గం లో వరద ముంపుకు గురి అయ్యే గ్రామాల సమస్యలను ప్రస్తావించిన మన గిడ్డి సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి మరియు వీరవల్లి పాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు.ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారిన మా సమస్యని రిపోర్ట్ పంపించాం అనే మాట మాత్రమే విన్నాం కానీ, మొద టిసారి అసెంబ్లీ లో మా సమస్య మీద మన స్థానిక జనసేన పార్టీ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తన గళం వినిపించడం మాకు చాల సంతోషం గ అని పించింది. నిజంగా మా వీరవల్లిపాలెం మరియు అయినవిల్లి లంక గ్రామ ప్రజలకి అయితే ఈ సమస్య తీరబోతుంది అనే ఆశ చిగురించింది. ఈ సందర్భంగా గిడ్డి సత్యనారాయణ నకు వీరవల్లిపాలెం, అయినవిల్లి లంక ఎన్డీఏ నాయకులు, ఎన్డీఏ ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపినారు.

## పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు నో బ్యాగ్ డే



**అచ్యుతాపురం, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక):** ప్రాథమిక పాఠశాలలో మొద ట మూడు శనివారాల్లో నో బ్యాగ్ డే నిర్వహించబడుతుందనీ, పిల్లల్లో మాన సిక ఉల్లాసాన్ని కలిగించేందుకు అభినయ గేయాలు, బొమ్మలకు గీయడం రంగులు వేయడం, బంక మట్టితో నమూనా బొమ్మలు, మాస్కులు తయారు చేయడం కృత్యాలు చేస్తామని, స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వాడపాలెం ప్రధానోపాధ్యాయురాలు వి.ఎస్తేరు రాణి శనివారం తెలిపారు. ఈకార్యక్రమంలో సహోపాధ్యాయురాలు ఏ.నూకలక్ష్మీ పాల్గొన్నారు.

## గవర కార్పొరేషన్ డైరెక్టర్‌గా బీమరశెట్టి శ్రీనివాసరావు



**మునగపాక, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన ప్రగడ నాగేశ్వరావు ఆశీస్సులతో భీమరశెట్టి శ్రీనివాసరావుకి గవర కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి ఇచ్చినందుకు మునగపాక తెలుగుదేశం పార్టీ నాయకులు వెలగా మురళి మరియు యూనిట్ ఇన్చార్జి పాటిపల్లి ఆడారి జగన్నాధరావు, తిమ్మరాజుపేట సూరిశెట్టి రాము, ఎక్స్ సర్పంచ్ భీమర శెట్టి శ్రీనివాసరావు, సొంత గ్రామంలో మర్యాదపూర్వకంగా ఆయన్ని కలిసి సాల్వ్ వేసి సత్కరించడం జరిగింది.

### వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రగడ నాగేశ్వరరావు



**అచ్యుతాపురం, నవంబర్ 16,(ఆంధ్రపత్రిక):** తిరుమల తిరుపతి దేవస్థాన ంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు.

# ఉచిత ఇసుక విధానం అమలు జరిగి తీరాలి

### ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే సహించేది లేదు: అధికారులకు స్పష్టం చేసిన బూరుగుపల్లి శేషారావు




**నిడదవోలు, నవంబర్16 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానం ఎట్టి పరిస్థితులలోనూ అమలు జరిగి తీరాలని నిడదవోలు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషా రావు స్పష్టం చేశారు.నిడదవోలు నియోజకవర్గం లో ఉచిత ఇసుక విధానం అమలు తీరుపై పత్రి కలలో మీడియాలో ఇటీవల వస్తున్న పలు ఆరో పణలపై స్పం దిస్తూ శేషారావు శనివారం మధ్యా హ్నం నిడదవోలు పట్టణంలో స్థానిక తెలు గుదేశ ం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శేషారావు విలే కరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుక విధానం అమలుపై చాలా నిబద్ధ తతో ఉందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజ లు సులభంగా ఇల్లు నిర్మించుకోవడానికి తద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధా నాన్ని అమలు చేస్తుందని అన్నారు, అలాగే శేషా రావు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని ప క్కాగా అమలు చేస్తే నిర్మాణ రంగంపై ఆధార పడిన అనేక రకాల వృత్తుల వారు ఉపాధి పొంది తమ కుటుంబాలను పోషించుకుంటారని అన్నా రు అందుకే ఇసుకపై వచ్చే కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వదులు కుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ బాబు లు ఉచిత ఇసుక విధానం అమలుపట్ల చాలా స్పష్టంగా ఉన్నారని అధికారులకు ఎప్పటికప్పుడు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నారని శేషారావు తెలి పారు నిడదవోలు నియోజకవర్గంలో ఉన్న రీచ్ లలో కొన్నిచోట్ల ప్రభుత్వం నిర్దేశించిన ధరల కం టే అధికంగా వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి కూడా సమాచారం వస్తుందని శేషారావు స్పష్టం చేశారు రెవెన్యూ మరియు పోలీసు అధికారులు ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా అమ లు చేసి తీరాలని కోరారు ఉచిత ఇసు క అమలు విధాన ంపై నిడదవోలు నియోజకవర్గంలో కూటమి నా యకులు కార్యకర్తలు ఎవరు కూడా ఆటంకాలు సృష్టించరని ఎవరు కూడా కలుగజేసుకోరని సిఫారసులు చేయ రని అధికారులకు శేషారావు స్పష్టం చేశారు. కొంతమంది ఏజెన్సీల వారు రీచ్ ల వద్ద బాటలు వేయడానికి ఎగుమతులు చేయ డాని కి అతి తక్కువ ధరల కు రీచ్ లను దక్కిం చుకొని ఈ రోజున అధిక ధరలు వసూలు చేస్తు న్నట్లు తెలుస్తుందని అవసరమైతే ఈ వ్యవస్థను కూడా ప్రభుత్వం రద్దు చేయా లని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.2014 -2019 మధ్యకాలంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకా రం నిడదవోలు నియోజకవర్గం పరిధిలో ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమ లు చేశామని శేషారావు తెలిపారు నిర్ణీత ధరలు మేరకు కార్మికులే ఇసుకను ఎగుమతి చేసేవారని అన్నా రు. ఇసుక రవాణా దారులు కూడా విని యోగ దారుల వద్ద నుండి అధి క ధరలు వసూలు చేస్తు న్నట్లు తెలుస్తుందని శేషారావు అన్నారు అధిక ధరల విషయంపై నిలదీసిన వారికి స్థానిక నాయ కుల పేర్లు చెప్పి తప్పించుకుం టున్నట్లు సమా చారం ఉందని అంటూ ఇటువంటి వారిపై అధి కారులు ఉక్కుపాదం మోపాలని కోరారు. ఉచిత ఇసుక విధానం అమలులో రాష్ట్ర ప్రభుత్వా నికి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని అధికా రులకు శేషారావు స్పష్టం చేశారు కూటమి ప్రభు త్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు అమలు కొరకు అధికారు లు కృషి చేయాలని శేషారావు పిలుపునిచ్చారు.

# జీఎస్టీపై ఒక శాతం అదనంగా సర్ చార్జీయా




### -సంపద సృష్టించడమంటే ఇదేనా? -ఇప్పటికే మండుతున్న నిత్యావసర వస్తువుల ధరలు -రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ ఎంపీ మరియు వై.ఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భరత్ రామ్ విమర్శలు

**రాజమహేంద్రవరం, నవంబరు 16(ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఇది చాలదన్నట్లు కొత్తగా జీఎస్టీపై ఒక శాతం అదనంగా సర్ చార్జీ పెంచడానికి రంగం సిద్ధం చేయడం దారుణ మని మాజీ ఎంపీ మరియు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతి నిధి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. ఢిల్లీవెళ్లిన ముఖ్యమంత్రి చంద్ర బాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ని కలుసుకుని ఒక శాతం అదనంగా జివిస్టి పెంచుకోడానికి అనుమతి ఇమ్మని కోరడం దారుణ మన్నారు. సంపద సృష్టించడమంటే ఇదేనా అని ఆయన నిలదీశారు. శని వారం మధ్యాహ్నం రాజమండ్రి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించి, సంపద సృష్టించి వీటిని అమలు చేస్తామని చెప్పారని గుర్తుచేసారు.

ఇలా టాక్స్ లు పెంచుకుంటూ పోవడమే సంపద సృష్టించడం అవుతుందా అని ఆయన వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులైన ఉప్పు, పప్పు, ఉల్లిపాయలు వంటి ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరిచేలా చేసారని ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే ఇలా ఒకశాతం జీఎస్టీ పెంచాలని చూడడం ఎంతవరకు న్యాయమని భరత్ రామ్ ప్రశ్నించారు. నేరుగా కేంద్ర ఆర్థిక మంత్రిని దీని గురించి వెసులుబాటు కల్పించాలంటూ నిస్సిగ్గుగా అడగడం శోచనీయమన్నారు. పూర్వం కొందరు రాజుల కాలంలో ప్రజలపై పన్నులు వేసి, ఖజానాలు నింపుకునేవారని విన్నామని, ఇప్పుడు చంద్రబాబు తీరు చూస్తుంటే, అదే పద్ధతి కన్పిస్తోందని ఆయన ఎద్దేవా చేసారు.

విజయవాడ వరదలు వచ్చాయని, రాష్ట్ర ప్రజలంతా ఒక శాతం టాక్స్ కట్టాలని చెప్పడం చంద్రబాబు స్టైల్ సెల్ఫ్ ఫైనాన్స్ సిస్టమా, ఇదేనా అమరా వతి మోడల్ అని భరత్ ప్రశ్నించారు. నిజానికి వరదల పేరుచెప్పి కొన్ని వందల కోట్లు కలెక్ట్ చేసారని, ఆ డబ్బు ఎలా పక్కదారి పట్టించారో అందరి కీ తెలుసునన్నారు. ఇప్పుడు మరోసారి టాక్స్ పేరుతొ ప్రజలను మోసగిస్తు న్నారని ఆయన అన్నారు.

ఇక వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా, విద్యుత్ స్మార్ట్ మీటర్లు - ఉరితాళ్ళు వేయవద్దు అని చంద్రబాబు అన్నారని, ఇప్పుడు తెలుగుదేశం అధికారంలోకి వచ్చేసాక స్మార్ట్ మీటర్లు వచ్చేశాయ్ అని అంటున్నారని, ఆయన ప్రస్తావిం చారు. చంద్రబాబు అధికారంలో ఉంటే ఒకలా.. ప్రతిపక్షంలో ఉంటే మరో లా ప్రవర్తిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఇదేం రెండు నాల్కల ధోరణి అని ఆయన ప్రశ్నించారు.

ఐదు నెలల్లో రూ.57వేల కోట అప్పులు చంద్రబాబు చేశారని, ఐదు నెలల తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో టీడీపీ చెప్పిన అబద్ధాలు స్పష్టమయ్యాయని, ఎందుకంటే, గతంలో వైఎస్ఆగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారని ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా సుమారుగా రూ. 6 లక్షల 75వేల కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయని తేల్చారని భరత్ రామ్ పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల పేరు చెప్పి రూ.11వేల కోట్లు ప్రజలపై రుద్దేం దుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారని, నవంబర్ 15 నుంచి యూనిట్ రూపాయి 58 పైసలు పెంచేందుకు బాదుడు సిద్ధం చేశారని ఆయన ఆరోపించారు. బియ్యం రేట్లు దగ్గర నుంచి ఏది చూసినా గత ప్రభుత్వానికి, ఇప్పటికీ తేడా స్పష్టంగా ఉందని భరత్ విమర్శించారు.

ఉచిత ఇసుక అన్నారేగాని అలా జరగడం లేదని, టీడీపీ ఎమ్మెల్యేలు యథేచ్ఛగా ఇసుక అమ్ముకుంటున్నారని భరత్ ఆరోపించారు. మీ పార్టీ వాళ్ళే చెబుతన్నారని, అసెంబ్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కూడా చెప్పారని భరత్ పేర్కొన్నారు. ఫేక్ ఐడి లు క్రియేట్ చేయడం, ఆ ఐడి ల ద్వారా గోబెల్స్ ప్రచారం చేస్తూ, మనుషుల వ్యక్తిత్వాన్ని, మనుషుల క్యారెక్టర్ను అసాసినేట్ చేయడం దారుణమని ఆయన అన్నారు. తల్లిని కించపరిచే విధంగా ఎవరైనా ఎందుకు పోస్టులు పెడతారా అని ఆయన ప్రశ్నించారు. విజయమ్మ ను విజయమ్మ అని, షర్మిలను షర్మిలమ్మ అని పిలిచే అలవాటు జగనన్నకు ఉందని, ఆ విజ్ఞతను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ప్రజలను మోసగించి , ఓట్లు వేయించుకుని ఇష్టం వచ్చినట్లు వ్యవహారించడం దారుణమని ఆయన అన్నారు.

# అమలాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు రివ్యూ సమావేశం



**అయినవిల్లి , నవంబర్16 (ఆంధ్రపత్రిక) :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీ మ జిల్లా, అయినవిల్లి మండలం ఎంపీడీవో కే .భీమారావు ఆధ్వర్యంలో అమలాపురం డివిజనల్ పంచాయతీ అధికారి కే. బొజ్జి రాజు సమక్షంలో అయినవిల్లి మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, గ్రేడ్ 5 కార్య దర్శులకు రివ్యూ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో డివిజనల్ పంచా యతీ అధికారి బొజ్జి రాజు మాట్లాడుతూ ముఖ్యం గా అందరూ పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులు వసూలు వేగంగా చేయాలని అదే విధంగా పి ఆర్ ఐ యాప్ లో వచ్చిన విషయం నకు ప్రతి రోజూ పరిశీలించి పూర్తి చేయాలని, ముఖ్యంగా ప్రతి గ్రామంలోనూ శాని టేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంలో తీర్చి దిద్దాలని, అదేవిధంగా పరిశుభ్రమైనటువంటి త్రాగునీరు ప్రజలకు సకాలంలోని సరఫరా చేయా లని, ప్రభుత్వం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొ న్నది కాబట్టి మీ గ్రామ ంలో గల పంచాయతీ శానిటేషన్ కార్మికులు మరియు క్లాప్ మిత్రలతో లో ప్రతిరోజు గ్రామంలో శానిటేషన్ చేయించాలని గ్రామ పంచాయతీకి మంచి పేరు తీసుకురావాలని, గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ప్రజా ప్రతినిధుల యొక్క సూచనలు తీసుకుని ప్రతి గ్రామంలోని స్వచ్ఛభారత్ షెడ్లను నిర్మాణం చేసి చెత్త నుండి సంపదను తయారు చేయడానికి కృషి చేయాలని, దీనిపై ప్రతి కార్యదర్శి, గ్రామ సర్పంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాల్లో ఎటువంటి అంటురోగాలు లేకుండా పూర్తి స్థాయి లో శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించి సమస్యలు లేకుండా చేయాలని ,ఈ నెల 19వ తేదీ నుండి ప్రపంచ వరల్డ్ శానిటేషన్ కార్యక్రమం సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా వారం రోజులపాటు పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిం చాలని తెలిపినారు. ఎంపీడీవో భీమారావు మాట్లాడుతూ ప్రతి కార్యదర్శి కూడా ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకొని గ్రామంలోని ఎటువంటి సమస్యలు లేకుండా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి, నూటికి నూరు శాతం ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేసి ప్రభుత్వానికి జమ చేయా లని తెలిపినారు. పంచాయతీ విస్తర ణాధికారి అధికారి శ్రీవాణి బెహరా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల్ని పంచాయతీ కార్యదర్శి ,సిబ్బంది అందరూ కూడా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వం చేయుచున్న సర్వేలను సచివాలయం సిబ్బంది వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు సకాలంలో అందేలా ప్రజలకు సేవలు అందించాలని, ప్రతి పంచాయతీ కూడా ఇంటి పన్నులు వసూలు పై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం సకాలంలో వసూలు చేయాలని, గ్రామాల్లో అంటూ వ్యాధులు పారిశుద్ధ్య కార్యక్రమం పై ప్రతి కార్యదర్శి సర్పంచ్ యొక్క సహకారంతో పనులు చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమారావు, పంచాయతీ విస్తరణ అధికారి శ్రీవాణి బెహరా, పంచాయతీ కార్యదర్శులు, గ్రేట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళలకు న్యాయ అవగాహన సదస్సు

**అయినవిల్లి , నవంబర్16 (ఆంధ్రపత్రిక) :** డాక్టర్ అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామంలో మహిళలకు న్యాయ అవగాహన సదస్సు, మండల మహిళా సమైక్య కార్యాలయం వద్ద అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగలక్ష్మమ్మగారు, గ్రామ సర్పంచ్ వార జయ సావిత్రి , డ్వాక్రా మహిళలు పాల్గొనడం జరిగింది.



## దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి ,నవంబరు 16 (ఆంధ్రపత్రిక) :** అభిరుచుల సాధన కోసం కృషి చేస్తూ దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని జిల్లా కలక్టర్ విజయ్‌కృష్ణన్ పిలుపునిచ్చారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో 'యువ ఉత్సవ్-2024' వేడుకలను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచ ప్రాణాలు (ఐదు సంకల్పాలు) అనుసరిం చడం ద్వారా 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటి గా నిలుస్తుందన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచ ప్రాణాలు 2047 నాటికి యువతకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. దేశ ప్రజలు అత్యంత ప్రధానమైన ప్రాథమిక వసతులు ఆహారం, దుస్తులు, నీడ కోసం బాధపడిన రోజులు న్నాయని ప్రతి ఒక్క పౌరునికి విద్యుత్, ఇల్లు, వంట గ్యాస్, స్వచ్ఛమైన నీరు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, మరుగుదొడ్లు, రోడ్డు అనుసంధానత కల్పిం చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. ఫలితంగా భారత జనాభా ఆశావహులయ్యే స్థాయికి సాధికారం అయ్యారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై), ప్రధానమంత్రి ఆవాస్ యో జన, స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు వంటివి పేదల జీవన నాణ్యత మెరుగుపడేందుకు సహాయ కారిగా నిలిచాయన్నారు. మంచి ఆలోచనలు, ఆకాంక్ష, సామర్థ్యం గల యువత ద్వారానే భారతదేశ పరివర్తన అనే పెను సవాలు సాధ్యమవు తుందన్నారు. 'అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యం, బానిసత్వం- వలస వాద మనస్తత్వాలను తొలగించడం, వారసత్వం, ఐక్యత, సంఘీభావం, పౌరులలో కర్తవ్య భావం (పంచ-ప్రాణాలు)' ప్రధాన అంశాలుగా యువ శక్తి పెంపుదలకు దోహదపడతాయని కలక్టర్ విజయకృష్ణన్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి జి.మహేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తూనికలు, కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్ కె.తామస్ రవికుమార్, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఎన్‌వైకే రాష్ట్ర సలహా కమిటీ మాజీ సభ్యుడు కాంద్రేగుల వెంకట రమణ, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్ ఎం.జోగారావు శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు పాల్గొన్నారు.

**కోలాహలంగా పోటీలు :** అనంతరం జిల్లా స్థాయిలో సైన్స్ మేళా (వ్యక్తి గతం, గ్రూపు), యువ రచయితల పద్యాలు, పెయింటింగ్, ఫోటోగ్రఫీ, డిక్లమేషన్, సాంస్కృతిక, సంప్రదాయక ప్రదర్శనల పోటీలు జరిగాయి. సైన్స్ మేళాను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## విప్. సభ్యుడు, ఎమ్మెల్యే నాయకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బండారు





**మొగల్తూరు, నవంబరు 16 (ఆంధ్రపత్రిక):**నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆంధ్రప్రదేశ్ శాసన సభ విప్ పదవి వరించిన తరువాత నర సాపురం నియోజకవర్గం విచ్చేయుచున్న కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్త పల్లి సుబ్బారాయుడు తో కలిసి నాయకకి స్వాగతం పలికి శుభాకాంక్షలు నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెలిపారు.

## కోరుకొండలో సర్పంచ్ దంపతుల దీపోత్సవం

### నరసన్న ఆలయంలో విశేష అన్నదానం



**కోరుకొండ,నవంబరు 16 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి ఆలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజా వీర గణేష్ దంపతులు శనివారం రాత్రి దీపోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో దాతలు, భక్తుల సహకారంతో కార్తీకమాసం నెల రోజులు మధ్యాహ్నం భక్తులకు ఆలయ ప్రాంగణంలో విశేష అన్నదానం నిర్వహి స్తున్నారు. అదేవిధంగా ప్రతిరోజు రాత్రి స్వామివారి ఆలయ ప్రాంగణం, స్వామివారు స్వయంభుగా వేంచేసియున్న కొండ మెట్లకు ఇరువైపులా దీపోత్సవ కార్యక్రమం జరుగుతుంది. ఈకార్యక్రమంలో భాగంగా శనివా రం రాత్రి ఆలయ అర్చక స్వాములు పెదపాటి గిరిధర్ మంత్రోచ్ఛరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అత్యంత భక్తిశ్రద్ధలతో దీపోత్సవం చేశారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన, దీపోత్సవ కార్యక్రమంలో ఆలయ సేవా కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, బదిరెడ్డి దొర రామ తులసి, అడపా వీరబాబు, చింతల దేవికన్నారావు, పెనకటి గంగాధర రావు, మాతా సీతారాముడు, సుంకర శ్రీనివాస్, కామిశెట్టి దొరబాబు, ఎండోమెంట్ ఉద్యోగి రవికుమార్, బడగళ్లపాటి శ్రీనివాస్, తనకాల బలరాముడు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీంకు నిధులు తిరిగి మంజూరు చేయాలి

## 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే పథకం

## మిర్తిపాడు బొబ్బిలంక, ములకలంక బ్రిడ్జిలకు నిధులు మంజూరు చేయాలి: రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**అమరావతి/రాజమహేంద్రవరం,నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో కీలకమైన తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీంకు గత ప్రభుత్వంలో నిధులు కేటాయిం చారు తప్ప ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.
అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సభలో బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీంకు నిధులు తిరిగి మంజూరు చేయాలనీ కోరారు. 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీంతో స్థానిక రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీనితోపాటు మిర్తిపాడు బొబ్బిలంక, ములకలంక బ్రిడ్జిలకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. ప్రస్తుతానికి స్కీంకు కేటాయించిన నిధులు రద్దయి ఆగిపోయాయ న్నారు. ఈ పంపింగ్ స్కీంకు తిరిగి నిధులు కేటాయించేలా ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తగిన చొరవ తీసుకొని రాజానగరం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు..

# కలక్టరేట్ శాశ్వత భవనాల స్థల పరిశీలన

## - కలక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని శాశ్వత కలక్టరేట్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు నేప థ్యంలో ఆయా భవనాల నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్థానిక జాంపేట పోలీస్ క్వార్టర్స్ సమీపంలో వున్న స్థలాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టరేట్ భవనాలు నిర్మాణం కోసం అనువైన ప్రదేశం గుర్తించడం లో భాగంగా పోలీసు క్వార్టర్స్ సముదాయానికి అనుకుని, స్వామీ ధియే టర్ ఎదురుగా ఉన్న సుమారు 7 ఎకరాలకు పైగా ఉన్న స్థలాన్ని పరిశీలి ంచడం జరిగిందన్నారు. కలక్టరేట్ తో పాటు గా ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు, ఎన్ ఐ సి, వైటీసీ తదితర భవన సముదాయాలు ప్రభుత్వ కార్యాలయాలని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకి అందు బాటులో ఉండేలా నగరంలోనే కలక్టరేట్ తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించనున్నట్లు తెలిపారు. కలక్టర్ వెంట ఆర్ డిఓ ఆర్. కృష్ణ నాయక్, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన



**మునగపాక, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక):** మునగపాక మండలం రాజు పేట పంచాయతీ, గవర్ల అనకాపల్లి గ్రామాలలో యలమంచిలి శాసన స భ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో సీసీ రోడ్డు శంకుస్థా పనా కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే చొరవతో మారుమూల ఉన్నటు వంటి రోడ్లన్నీ కూడా పూర్తి చేస్తున్నందున ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజుపేట, గవర్ల అనకాపల్లి ఎప్పటినుంచో పూర్తి కానీ రోడ్లు ఈరోజు వేయడం ద్వారా గ్రామాల్లో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతు లకు పెద్దపీట వేయడం ద్వారా ప్రజలు చాలా ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రా మాల అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యేకి ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మునగపాక మండల తెలుగుదేశం పా ర్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, సర్పంచులు కిల్లాడి దేముడు, దొడ్డి మ ంగవేణి కోటే శ్వరరావు, పొలమరశెట్టి మురళీకృష్ణ, జెర్రిపోతుల నాయు డు, కర్రీ రాజు, మాజీ ఎంపిటిసి దాడి శ్రీను, మరియు కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమాలు



**మునగపాక, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక):** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మునగపాక శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ ఉద్యమ నేతలు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, గాడి చర్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, డాక్టర్ ఎస్.ఆర్. రంగ నాథన్ సంస్మరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గ్రంథాల యాధి కారి ఎల్.వి.రమణ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాల యాల ప్రాముఖ్యతను గుర్తించి ప్రజలను చైతన్యవంతులు చేయుటకు గ్రం థాలయ ఉద్యమం ప్రారంభించి అనేక గ్రంథాలయాలు స్థాపించి ప్రజలను చైతన్యవంతులుగా చేయటానికి కృషి చేశారని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గ్రంథాలయంలో వివిధ పుస్తక విభాగాలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈకార్యక్రమంలో పాఠకులు కరుణాకర్, బి గణేష్ నాయుడు, దివ్యశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గుండాబత్తుల బ్రదర్స్ ప్రత్యేక పూజలు



**మొగల్తూరు, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగ ల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం గ్రామానికి చెందిన గుండా బత్తుల నారాయణరావు అండ్ బ్రదర్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజ లు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో ఆల య ఆవరణలో భారీ అన్న సంతర్పణ జరిపారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాద మును స్వీకరించారు. స్థానిక శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వా మి బాల భక్త సమాజం నిర్వహకులు జవాది కృష్ణ ఆధ్వర్యంలో బృందం సభ్యులు ఆలాపించిన భక్తి గీతాలు పలువురు భక్తులను ఆకట్టుకున్నాయి.

# మంత్రులు,స్పీకరు దృష్టికి వెలమ సామాజిక వర్గం సమస్యలు

## రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లగుడు గోవిందరావు







**వేపాడ,నవంబర్,16(ఆంధ్రప్రత్రిక):** రాష్ట్ర మంత్రులు కింజ రాపు అచ్చం నాయుడు,జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణ రాజును,బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయనలను అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రం లో వెలమ సామాజిక వర్గం ఎదుర్కుంటున్న సమస్యలపై వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని రాష్ట్ర వెలమ సంక్షేమ సం ఘం అధ్యక్షుడు లగుడు గోవిందరావు తెలిపారు.విశాఖలో వెల మ సామాజిక భవన నిర్మాణానికి స్థలం కేటాయిం చాలని, విదే శాల్లో ఉన్నత చదువులు కోసం అవసరమైన నిధులను మంజూ రు చేయాలని,వెలమ సామాజిక వర్గాన్ని బీ.సీ డి నుంచి బీ.సీ ఏ లోకి విలీనం చేసి తగిన గుర్తింపునివ్వాలని కోరుతూ మం త్రులు,డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యేలకు వినతి పత్రా లు సమర్పి ంచడం జరిగిందన్నారు.సమస్యలను సానుకూలంగా విన్న మం త్రులు,డిప్యూటీ స్పీకర్ స్పందించి వీటిని సి.ఎం చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తామని భరోసా ఇచ్చారని వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లగుడు గోవిందరావు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ల నియామకం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి వెల్లడి



**రాజమహేంద్రవరం, నవంబర్ 16:** తూర్పుగోదావరి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు కో.ఆర్డినేటర్లను నియమించా మని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి శని వారం రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీలోని జిల్లా కా ంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన వెల్లడించారు.గోపాలపురం నియోజకవర్గం కో. ఆర్డినేటర్ గా మార్టిన్ లూథర్, రాజానగరం ఎల్లా శ్రీనివాస్ వడ యార్, నిడదవోలు కోరంకి వెంకటేశ్వరరావు, కొవ్వూరు మహ్మ ద్ రఫీ, రాజమండ్రి రూరల్ తాడాల కొండ రాజు, అనపర్తి సత్తి కృష్ణ చైతన్య రెడ్డిని నియమించామని, రాజమండ్రి సిటీ కో. ఆర్డినేటర్ గా తాను కొనసాగుతున్నట్లు విశ్వేశ్వర రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రి సిటీ అధ్యక్ష పదవిని త్వరలోనే నియమిస్తామని తెలిపారు. ఆ పదవిలో బాలే పల్లి మురళీధర్ ఇంకా ఉన్నారని చెప్పారు. ప్రస్తు తం ఆయన రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని ఆశిస్తున్నారని, ఆ పదవి నియామకం ఏఐసీసీ పరిధిలో ఉందని, ఆ పదవి వచ్చే వరకూ ఆయన నగర అధ్యక్షునిగా ఉంటారని స్పష్టం చేశారు. కొత్తగా నియమితులైన కో.ఆర్డినేటర్లు తమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాల యాన్ని ప్రారంభించుకోవాలని సూచించారు. నియోజకవర్గం పరిధిలోని పట్టణాలు,మండలానికి ప్రెసిడెంట్ ను నియమించి, వారి ద్వారా కమిటీలను ఏర్పాటు చేసుకో వాలని కోరారు.అంతే కాక, జాతీయ కాంగ్రెస్ నాయకుల జయంతి, వర్ధంతి కార్యక్ర మాలను తప్పనిసరిగా నిర్వహించా లని కోరారు .కాగా పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పై అసభ్యకరంగా పోస్టు లు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డి, అవినాష్ రెడ్డి, అలాగే ఆయన పీఏ రాఘవ రెడ్డి పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు స్టేషన్ల లో ఫిర్యాదు చేసేందుకు సమిష్టిగా ఉద్యమించాలని విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల సోషల్ మీడియాలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసత్య కథనాన్ని వండి వార్చిన పీడీఎఫ్ పత్రికపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఆ పత్రిక సంపాదకునిపై పరువు నష్టం దావా వేశానని తెలిపారు.

# సైబర్ నేరాలతో జాగ్రత్త : డి.ఎస్.పి భవ్య కిషోర్



**రాజమహేంద్రవరం నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** మారుతున్న వేగవంతమైన ఆధునిక కంప్యూటర్ల సైబర్ నేరాలతో బ్యాంకర్లు ఖాతాదారులు కూడా జాగ్రత్త వహించాలని డి.ఎస్.పి భవ్య కిషోర్ బ్యాంక్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ బ్యాంక్ అధికారులతో సైబర్ నేరాలు, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి దుర్గారావు, నగరంలోని బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి భవ్య కిషోర్ మాట్లాడుతూ ఈమెయిల్ వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియా సైట్స్ ద్వారా వచ్చే జాబ్ ఆఫర్స్ ప్రకటన చూసి మోసపోవద్దని ఫేక్ ఇంటర్వ్యూలు, కన్స ల్టెన్సీ, వీసా కోసం డబ్బులు జమ చేయమని వచ్చే మెసేజ్లను అసలు పట్టించుకోవద్దు అన్నారు. ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు జీతం ఇస్తుంది కానీ డబ్బులు తీసుకోదనే విషయాన్ని గమనిం చాలన్నారు. అలాగే ఓఎల్ఎక్స్, క్వికర్లాంటి ఆన్లైన్ మార్కెట్ సైట్లలో నమ్మశక్యం కాని అతి తక్కువ ధరకే స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గూడ్స్, కార్లు బైక్లు ప్రకటన చూసి మోసపోతున్నా రని, సైబర్ నేరస్తులు ఆర్మీ అధికారులమని చెప్పి మోసం చేస్తు న్నారని ఈ విషయాన్ని అందరూ గమనించాలన్నారు. మీ స్నేహి తుల ఫోటోలతో నకిలీ ఖాతాల సృష్టించి సైబర్ మోసాలకు ఎవ రు నమ్మొద్దు అన్నారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ సంభాష ణలు చేయవద్దని, అలాంటి వారు మీ వీడియోకాన్ రికార్డు చేసి ఫేస్బు క్లో అప్లోడ్ చేస్తుంటారని, మీరు మాట్లాడినట్టు వీడియో కాన్ సృష్టించి ఫేస్బుక్లో అప్లోడ్ చేస్తుంటారని ఇలాంటి వాటిపై యువ త దృష్టిసారించి సైబర్ నేరాల నుంచి తప్పించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మీ ఆధార్ బయోమెట్రిక్ ను, ఆధార్ యాప్ ను, ఆధార్ అఫీషియల్ వెబ్సై లో లాక్ చేసుకోవాలని సూచించారు. టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గారావు మాట్లాడుతూ ఏటీఎం క్రెడిట్ కార్డ్ పిన్ నెంబర్ని ఎవరికీ ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియనివ్వ కుండా గోప్యత వహించాలన్నారు. అలాగే ఫెడెక్స్ కొరియర్ లో మీ పేరు మీద డ్రగ్స్ వచ్చాయని కాల్ చేస్తుంటారని, దానికి మీరు రెస్పాండ్ అయితే స్కైప్ పే వీడియో కాల్ ద్వారా సిబిఐ ఆఫీసర్ లేదా ఢిల్లీ పోలీసులు అంటూ ఇన్వెస్టిగేషన్ పేరుతో మిమ్మల్ని బెదిరించి లక్షల్లో నగదును కాజేస్తుంటారని, అందుకే ఇలాంటి ఫేక్ కాల్స్ తో జాగ్రత్తగా ఉండాలి అన్నారు.

# ఉపాధిపథకం కూలీలకు అత్యధికరోజులు పనికల్పించాలి

## డ్వామా ప్రోజెక్ట్ డైరెక్టర్ అర్.పూర్ణిమాదేవి







**కె.కోటపాడు,నవంబర్16(ఆంధ్రపత్రిక):** మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు అత్యధిక రోజు లు పనికల్పించాలని మండల ప్రత్యేక అధికారిణి, జిల్లా జల యాజమాన్య సంస్థ(డ్వామా) ప్రోజెక్టు డైరక్టర్ ఆర్.పూర్ణిమదేవి ఆదేశించారు.శనివారం ఎం.జి. ఎన్.అర్.ఇ.జి.ఎస్.సిబ్బందితో ఇక్కడ సమావేశం నిర్వహించారు.ఉపాధి హామీ పథకం అమ లు తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100 రోజులు పని పూర్తి చేయాలని ఆదేశించారు.వివిధ శాఖల మండల స్థాయి అధికార్లతో సమావేశం నిర్వహించి శాఖల వారీగా ప్రగతిని సమీక్షించారు. అలాగే పంచాయతీల కార్యద ర్శులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డ్వామా పీడీ పూర్ణిమాదేవి సందర్శించారు.మధ్యాహ్న భోజన పథకం అమలు ను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో డ్వామా సహాయ పథక సంచాలకులు శ్రీనివాసరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికా రి సాంబశివరావు, ఉపతహ సీల్దార్ రమేష్ బాబు, ఈఓ పి. ఆర్. అండ్అర్.డి.రమణి, మం డల ఇంజనీరింగ్ అధికారి సుమతి, ఎం.జి.ఎన్. అర్.ఇ. జి.ఎస్. అదనపు ప్రోగ్రాం అధి కారి అప్పల రాజు, ఐసీడీఎస్ సీడీపిఓ మంగతాయారు, మం డల విద్యా శాఖ అధికారులు కూనిరెడ్డి సత్యనారాయణ, డీ.వి.డి.ప్రసాద్, ఇంజనీరింగ్ కన్సల్ టెంట్స్, టెక్నికల్ అసిస్టె ంట్స్ , ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో విజయం సాధించే వరకు ప్రయత్నించాలి

## కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**విశాఖపట్టణం, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** పోటీ పరీక్షల్లో విజయం సాధించే దిశగా ప్రిపరేషన్ ప్రయాణం కొనసాగాలని, ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో విరమించకూ డదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ డీఎస్సీ అభ్యర్థులనుద్దేశించి పేర్కొన్నారు. ప్రణా ళికాయుతంగా చదువు కోవాలని, విజయం సాధించే వరకు విశ్రమించకూడదని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ, ఈబీసీ వర్గాల కు చెందిన అభ్యర్థులకు ఎంవీపీ కాలనీ బీసీ స్టడీ సర్కిల్ లో ఏర్పాటు చేసిన ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతులను శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యం నిర్దేశించుకొని కష్టపడి చదివితే సానుకూల ఫలితాలు వస్తాయని, ఆ దిశగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ప్రణాళికాయుత కృషి చేయాలని హితవు పలికారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమ యాన్ని వృథాకానివ్వకూడదని చెప్పారు. శిక్షణ కాలంలో 75 శాతం హాజరు ఉన్న అభ్యర్థులకు నెలకు రూ.15,00 స్టైపెండ్, డీఎస్సీ మెటీరియల్ కోసం రూ.1,000 అందజేస్తా మని వివరించారు. నోటి ఫికేషన్లతో సంబంధం లేకుండా ప్రిపరేషన్ కొనసాగించాలని, వర్తమాన అంశా లపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసర మన్నారు. యోగా, ధ్యానం, వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించి ఉపశమనం పొందవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకొని డీఎస్సీలో విజయం సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ క్రమంలో కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ లోని వివిధ విభాగాలను సందర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులతో మాట్లాడారు. కార్యక్ర మంలో బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ఎంపీటీసీలదే కీలక బాధ్యత

## సూచించిన జిల్లా ప్రాదేశిక సభ్యులు ఎస్ అప్పారావు



**వేపాడ,నవంబర్,16(ఆంధ్రపత్రిక):** గ్రామాలను అభివృద్ధి చేయడంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలే కీలక బాధ్యత వహించాలని జడ్పిటిసి ఎస్.అప్పారావు అన్నారు.పార్టీల ప్రమేయం లేకుండా నిబంధనల మేరకు ప్రణాళికా బద్ధంగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపించాలని జిల్లా ప్రాదేశిక సభ్యులు ఎస్. అప్పారావు సూచించారు.మండల పరిషత్ సమావేశ మందిరంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025- 2026పై శనివారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ ఎస్ అప్పారావు మాట్లాడుతూ ముందస్తుగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఇస్తున్న శిక్షణను మేరకు సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెటు కొని ప్రణాళికలు సిద్ధం చేయాలని హితవు పలికారు.ఎంపిడిఓ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీపీఆర్సీ పరిశీలకురాలు సుప్రియ మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయా రు చేసి వచ్చే ఏడాది జనవరి నెలలోగా తయారు చేసిన ప్రణాళికలను అప్లోడు చేయాల్సి ఉంద న్నారు. నిబంధనలను అనుసరించి ప్రణాళికలు రూపొంది అప్లోడు చేసినా వాటికి ప్రభుత్వ ఆమోదం లభిం చకపోగా తిరస్కరించడం జరుగుతుందన్నారు.ఈ విషయాలను సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు తప్పకుండా గ్రహించాలని ఆమె సూచించారు.
అలాగే గ్రామాల్లో ముందుగా బాలల సభ, మహిళల సభలను నిర్వహించి సమస్యలకు తగు పరిష్కారం చూపాలన్నారు.ఎంపిడిఓ సూర్యనారాయణ మాట్లాడుతూ రూపొందించిన ప్రణాళికలు ద్వారా గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించగలిగితే అటువంటి పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల వరకూ నజరానా ఇచ్చే అవకాశం ఉందన్నారు.గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన సర్వేలో గ్రామాల్లో 90శాతం మేర మరు గుదొడ్లు నిర్మించి ఉన్నప్పటికీ వాటిని వాడకుండా స్త్రీలు,పురుషులు కూడా బహిరంగ మలవిసర్జన చేస్తూ రోడ్లను,వాతావరణాన్ని కలుషితం చేస్తున్నట్లు తేలిందన్నారు. ఈ విధానానికి స్వస్తి చెప్పి ప్రజారో గ్యాన్ని కాపాడాలని కోరారు.అలాగే మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, రామస్వామిపేట సర్పంచ్ వడ్లమాని శర్మ తదితరులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు సర్పంచులెవరికి అభ్యంతరాలు లేవని అయితే సర్పంచులందరికీ తగు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ శిక్షణా కార్యక్ర మంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్, నీల కంఠరాజపురం ఎంపీటీసీ సభ్యులు వేచలపు వేంకట చినరామునాయుడు,మండల తహశీల్దార్ జె.రాము లమ్మ, వెలుగు ఏపీఎం సూర్యనారాయణ,మండల విద్యాశాధికారి బాల భాస్కరరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యవతి తదితరులు పాల్గొనగా సాయంత్రం ఐదు గంటల వరకూ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

# విధులతో పాటు జీపీడీపీ శిక్షణకు కూడా డుమ్మా కొట్టిన పంచాయతీ కార్యదర్శి

## చోద్యం చూస్తున్న మండల,జిల్లా స్థాయి అధికారులు




**వేపాడ,నవంబర్,16(ఆంధ్రపత్రిక):** మండల,జిల్లా స్థాయి అధికారుల పని తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మండలంలోని ఒకరిద్దరు గ్రామ స్థాయి ఉద్యోగులు విధులకు డుమ్మా కొట్టడమే కాకుండా పారిశుధ్యం పనులను పట్టించుకోవడం లేదని ఆరోపణల నేపథ్యంలో డివిల్ పీఓ బానాది గ్రామం విచ్చేసి పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి నెల రోజులవుతున్నా ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా సుమారు వారం రోజులుగా విధులకు హాజరు కాకపోవడంతో బల్లంకి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అపారిశుద్యం బాగా ఎక్కువగా ఉండ డంతో చుట్టుపక్కల ఎస్సీ కాలనీ వాసులు తలో కొంత డబ్బు సమకూర్చి ఇద్దరు కూలీలతో పారి శు ధ్యం పనులు చేయించుకున్న విషయాన్ని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కణితి సోమనాథం శనివారం ఎంపిడిఓ దృష్టికి తీసుకు వచ్చారు.అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025-2026పై శిక్షణా కార్యక్రమం శనివారం ఎంపిడిఓ సమావేశ మందిరంలో జరగగా పంచాయతీ కార్య దర్శులంతా హాజరైనప్పటికి బల్లంకి,బానాది గ్రామాల పంచాయతీ కార్యదర్శి మూర్తి మాత్రం గైర్హాజరు కావడం విశేషం.ఈ విషయాన్ని ఎంపిడిఓ సూర్యనారాయణ గ్రహించిన నేపథ్యంలో అతనిపై ఎటువ ంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.జవాబుదారీ తనం లేకుండా ఇంటికే పరి మితమై విధులకు డుమ్మాకొడుతున్న విషయం మండల,జిల్లా స్థాయి అధికారులందరికీ తెలిసినా అధికార పార్టీ నేతల ఒత్తిడిలకు తలొగ్గి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవడం లేదని,జీపిడిపి శిక్షణా కార్యక్ర మం శనివారం జరిగినా సమాచారం ఇవ్వలేదని బానాది గ్రామ సర్పంచ్ కర్రి యశోద ఆరోపించారు.

# తంటికొండ వెంకన్న ఆలయానికి భక్తుల రద్దీ



**గోకవరం, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం తంటి కొండ గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిని కార్తీక శనివారం పర్వదినం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించారు. తెల్లవారుజామున మేలుకొలుపు శ్రీ స్వామివారికి సహస్ర నామార్చన విశేషాలంకారంతో స్వామివారి దర్శనం, అనంతరం 11.45 నిమిషాలకు శ్రీస్వామివారి పల్లకి సేవ, పంచహారతులు కార్యక్రమం జరిగినది. శ్రీ స్వామివారి సన్నిధిని కార్తీకమాసం మూడోవ శనివారం కావడంతో అధిక సంఖ్యలో 8 వేల మంది భక్తులు దర్శించుకోవడం జరిగినది. అనంతరం బొల్లెద్దుపాలెం గ్రామం నుంచి సుమారు 100 మంది అయ్యప్ప స్వాములు, భక్తులు పాదయాత్రగా స్వామి వారి దర్శనానికి విచ్చేయడం జరిగింది. అనంతరం స్వామివారి మెట్ల మార్గంలో భక్తులు పసుపు కుంకుమ రాసుకుంటూ స్వామివారి దర్శనానికి విచ్చేయడం జరిగింది. అధిక సంఖ్యలో శ్రీ స్వామివారికి తలనీలాలు సమర్పించారు. భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. తంటికొండ వాస్తవ్యులు చింతల సూర్యరావు అమ్మాణి దంపతులు వారి కుమారుడు నాగేశ్వరరావు, దేవి సుబ్బలక్ష్మి వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## రౌతులపూడిలో నూతన బిజెపి బూత్ కమిటీ ఏర్పాటు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మరియు చిలుకూరి రామ్ కుమార్ ఆదేశాల మేరకు



**రౌతులపూడి ,నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) :** భారతీయ జనతా పార్టి రాష్ట్ర అధ్యక్షులురాలు దగ్గుపాటి పురందేశ్వరి. మరియు కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షు డు ఊటా శ్రీను ఆధ్వర్యంలో రౌతులపూడి మండలం నూతన బూత్ కమి టీల ఏర్పాటు గురించి సమీక్ష చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 20 మంది కార్యాకర్తలు మండల ప్రధాన కార్యదర్శి యేనుమల రాజా ,యాద౯గిరి వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు మేడం రెడ్డి మల్లయ్య నాయు డు, లవుడు శీను, మాన్యెల్తి వెంకటరమణ ఆర్ కన్నబాబు, దాసరి వీరబా బు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# 30వ తేదీన సర్వసభ్య సమావేశం



**నరసాపురం, ,నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఈ నెల 30 వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ అందే సూర్యవతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాని శనివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. మొగల్తూరు మండలంలో గల ప్రజా ప్రతినిధులు సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు విధిగా హాజరు కావలసినదిగా ఆయన కోరారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఏ విధమైన కొత్త తీర్మానాలు చేయకూడదని కారణంతో అధికారులు తో సమీక్ష నిర్వహించవలసి ఉన్నదని ఆయన తెలిపారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా మోస్య



**అనంతగిరి, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** అనంత గిరి సిపిఎం పార్టీ మం డల కార్యదర్శి గా కిల్లో మోస్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శనివారం అనంతగిరి మండల కేంద్రంలో జీ దేవాన్న దేముడుమ్మ అధ్యక్షతన జరిగిన మం డల మహసభ లో జిల్లా కార్యదర్శి అప్పలనర్స ఆదోర్యంలో 11 మందితో ఎన్నిక జరిగింది కార్యదర్శి గా కిల్లో మోస్య సభ్యులు , సోమెల నాగులు,, జి దేవన్న,, దీసారి దేముడుమ్మ,, సీవేరి కొండలరావు, వెంకటరమణ,, బుద్రయ్య ,ఎన్ గంగులు, ఎం క్రీష్ణ, కాసులమ్మ తదితరులు ఎన్నికయ్యారు.

# అన్నసంతర్పణతో ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**మొగల్తూరు, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ.పాలెం (సౌత్) గ్రామం సుంకర వారి మేరకు నందు కే.పీ.పాలెం సౌత్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకర వెంకట శ్రీరాములు (అబ్బులు)-నాగలక్ష్మి దంపతులచే ప్రతిష్టించబడిన శ్రీ అలివేలుమంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం జరిగిన భారీ అన్న సంతర్పణతో కళ్యాణ మహెూత్సవాలు (20వ వార్షికోత్సవం) ఘనంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా ఆలయ ఆవరణలో జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఉత్సవ కమిటీ మరియు గ్రామ ప్రజలు తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# బాలల హక్కుల వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్యుతాపురం, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలంలో కొత్తూరు గ్రామంలో ఏపీసి ఆర్ఏఎఫ్ మరియు క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు కాపాడాలి అని, బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్లు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు. బాలల హక్కులను కాపా డడంలో తల్లిదండ్రులతో పాటు అధికారులు, సమాజం, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాల్సిన అవసరముందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాలల హక్కులను కాపాడుతూ సమాజ ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ సౌభాగ్యం, ఉత్తమ బాలల నిర్మాణంతోనే సాధ్యమన్నారు. ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు 14 నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలల వికాసానికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. బాలలను పనిలో పెట్టకుండా వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా బాల్య వివాహాలను నిరోధించడం, బాలల హక్కులను కాపాడటం ప్రధాన ధ్యేయం అని అన్నారు. ఈకార్యక్రమంలో పిల్లలు విద్యావంతులు, జనపరెడ్డి శ్రీను, బి.వి.రమణ మాస్టర్, క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గృహ లబ్దిదారులతో సంఘాలు ఏర్పాటు చెయ్యండి

## వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలి

### ఆదివారం లబ్దిదారులు అర్జీలు పరిష్కారం కోసం అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**కోరుకొండ, నవంబరు 16 (ఆంధ్రపత్రిక) :** పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా డిసెంబరు నెల చివరి నాటికి 2333 ఇళ్ల నిర్మాణ లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 306 (13 శాతం) పూర్తి చెయ్యడం జరిగిందని , మిగిలిన లక్ష్యాలు సాధించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం వెలుగుబంద హౌసింగ్ కాలనీలో అధికారులతో కలిసి కలెక్టర్ పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో పేద కుటుంబాల ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆప్షన్ 3వ కింద 3396 ఇళ్ళ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, 683 పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. పునాదుల స్థాయిలో 56 , బేస్ మెంటు పూర్తి చేసినవి 125 , మిగినవి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. వారం వారం లక్ష్యాలను నిర్ణయించుకుని వాటినీ సాధించాల్సి ఉందన్నారు. గ్రూపులుగా లబ్ధిదారులను ఎంపిక చేసి వారి సమస్యలు తెలుసుకుని అనంతరం పరిష్కార మార్గాలను చూపాలన్నారు. లబ్ధిదా రులతో కూడిన వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చెయ్యా లని ఆదేశించారు. లబ్ధిదారులకు నాయకత్వ లక్షణాలు కల్పించడం లబ్దిదారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమిష్టి బాధ్యతతో సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. బిల్లుల చెల్లింపు కోసం జియో ట్యాగింగు సమస్య ఉందని, వారికి సరైన విధానంలో మార్గదర్శకం చేయాలన్నారు.

లబ్దిదారులు చిన్న జీవనోపాధి వృత్తులలో ఉండడం జరుగుతుందని, ఆది వారం ఒకరోజు లబ్దిదారులు అర్జీలు పరి ష్కారం కోసం అందుబాటులో ఉండాలనీ కలక్టర్ ప్రశాంతి కోరడం జరిగి ంది. పట్టణ ప్రాంతాల్లో లబ్దిదారులు ఉండడం వల్ల మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది సహకారం అందించాలని ఇన్చార్జి హౌసింగ్ పిడి కె ఎల్ శివ జ్యోతి విజ్ఞప్తి చెయ్యగా, బిల్లులు చెల్లింపు తదితర అంశాలు గ్రామీణ ప్రాంతాలకు చెందిన దృష్ట్యా సమన్వయ బాధ్యతలు చేపట్టలన్నారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి హౌసింగ్ పిడి కె ఎల్ శివ జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ బీవీ గిరి, ఇతర జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**అమలాపురం, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** స్థిరవారంనాడు అమలాపురం స్థానిక శ్రీ వాగ్దేవి పాఠశాలనందు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్. కె. సలీమ్ బాషాగారు మరియు జిల్లా ఉప విద్యాశాఖాధికారి జి. సూర్య ప్రకాశమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ శ్రీ పరసా భరత్ , ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రిష్టి శ్రీరామ చంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు శ్రీ పిచిక సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధులను పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో స్వాగత సత్కారాలు చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని హర్షాతిరేకాలతో అద్యంతం తిలకించారు. సంప్రదాయ మరియు ఆధునిక ఒరవడులను ప్రతిబింబించే విద్యార్థుల నృత్యప్రదర్శనలు, వినోద కార్యక్రమాలు ఆద్యంతం చూపరుల్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.కె. సలీమ్ భాషాగారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, దేశ భవిష్యత్తు, శాస్త్ర సాంకేతిక రంగాలలోని పురోగతి కేవలం నేటి విద్యార్థుల ఆలోచనా విధానాలపైన మాత్రమే ఆధారపడి ఉన్నాయని, విద్యార్థులకు బోధనాం శాలపట్ల అవగాహన కల్పించడంతో పాటుగా మానవీయ విలువలను, సమాజంపట్ల బాధ్యతను పెంపొందించే దిశగా పాఠశాలలు పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపవిద్యాశాఖాధికారి జి. సూర్య ప్రకాశమ్ మాట్లాడుతూ ఈనాటి బాలల సర్వతోముఖాభివృద్దే భవిష్యత్తులో మన దేశా న్ని అన్ని రంగాల్లో ముందు ఉంచుతుందని, ప్రతి విద్యార్థి శ్రద్ధతో, ఆసక్తితో విద్యను అభ్యసించడం ద్వారానే సమాజ వికాసం, దేశ ప్రగతి ఉజ్వలంగా - ప్రకాశిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలో బలైపోయిన మరో ప్రాణం

## గతంలో కూడా ఇలా మరణాలు సంభవించిన పట్టించుకోని అధికారులు - అధికారుల చర్యలేవి?



**రౌతులపూడి ,నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** రౌతులపూడి మండలం బంగారయ్యపేట గ్రామంలో పబ్బిరెడ్డి శీనుబాబు తండ్రి కోటేశ్వరరావు, వయసు 38 స.. విరవాడ కి చెందిన దిబిడి కృష్ణార్జున్ అనే ఆసామీ యొక్క ఇటుకు బట్టిలో పనులు నిమిత్తం వెల్లి మహేంద్ర 7256 నెంబర్ గల ట్రాక్టర్ మీద ఇటుకలు తయారు చేసే మట్టిని తొక్కు చుండగా, ట్రాక్టర్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు వెనక్కి తిరగబడిపోగా, డ్రైవర్ అయిన శీను బాబు ట్రాక్టర్ కింద పడి మట్టిలో కురుకుపోవడం వలన చనిపోయినట్లు తెలియగా భార్య ఫిర్యాదు ఇవ్వగా దానిపై రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని తెలియజేశారు. అంత మా ఇష్టం.. మనల్ని ఎవరు రా ఆపేది అనే తీరుగా అడ్డూ అదుపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సాగుతుంది ఇటుక బట్టీల వ్యాపారం. రౌతులపూడి మండలం పలు గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ పుట్టగొడుగుల బట్టీలు వెలుస్తున్నాయి. ప్రజలు నివసించే ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుక బట్టీలు తయారు చేయాలని నిబంధనలు ఉన్నా వాటిని వ్యాపారులు తుంగలో తొక్కుతున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. రౌతులపూడి గ్రామంలో ఇటుకల వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇటుకల విక్రయాలతో ప్రధానంగా వాణిజ్య పన్ను శాఖ సంవత్సరానికి లక్షలలో నష్టపోతూ తమ ఆదాయాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# ఘనంగా సిపిఎం పార్టీ 8వ మహాసభ






**అనంతగిరి నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** సీపీఎం పార్టీ అనంతగిరి మండల 8వ మహసభ శనివారం గిరిజన సంఘం కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి అప్పలనర్స, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అప్పలనర్స మాట్లాడుతూ గిరిజన చట్టాలు హక్కులు రక్షణ సీపీఎం తోనే సాధ్యం అని అన్నారు గిరిజన అరుకు పాడేరు గిరిజన ఎమ్మెల్యేలు అసెంబ్లీ కి వెళ్ళి గిరిజన సమస్యలపై మాట్లాడాలని సూచించారు. జగన్ వెళవద్దుంటే అసెంబ్లీ కి వెళకుండా మౌనంగా ఉంటే గిరిజన సమస్యల పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు.. కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజనుల పక్షాన పోరాటం చేసేది సీపీఎం పార్టీయే నని మిగిలిన పార్టీలు సరేంద్ర మోడీ కి భయపడి ఏమీ చేయలేని పరిస్థితి ఉన్నారని తెలిపారు. ఆదాని కంపెనీ కి మేలు చెయడం కోసం స్మార్ట్ మీటర్లు వేస్తున్నారని భవిష్యత్తులో ఫోన్ మాదిరిగా కరెంటు కి కూడా రీఛార్జ్ చెయలని అన్నారు అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండి కూడా మన జిల్లాకు కూటమి ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయిన కనీసం మాట్లాడ లేదని విమర్శించారు జిల్లా పరిషత్ లో నేను సింహం లా పోరాటం చేస్తునమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సోమెల నాగులు దేవన్న కొండలరావు దేముడుమ్మ వెంకటరమణ బుద్రయ్య గంగులు కాసులమ్మ భీమరాజు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు

## పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్



**అనకాపల్లి , నవంబర్ 16, (ఆంధ్రపత్రిక):** జాతీయపత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు ఎక్స్ ఖాతా ద్వారా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను నిష్పక్ష పాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరే పాత్రికేయుల కృషి గణనీయమైంద న్నారు. పాత్రి కేయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లని చోటే ప్రజాస్వామ్యం వెల్లు విరుస్తుందని పేర్కొ న్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు పాటు పడుతూ సమాజంలో తప్పు లను ఎండగొడుతున్న పాత్రికేయ మిత్రులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాడాలలో రేపే కోటి దీపోత్సవం

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బత్తుల రుడా చైర్మన్ బొడ్డు



**కోరుకొండ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం గాడాల గ్రామంలో ఈనెల 18వ తేదీ కోటి దీపోత్సవ కార్యక్రమం తమ దంపతులు నిర్వహించడం జరుగుతుందని అడ్డాల కోటి సూర్య శివ చక్రవర్తి తెలియ జేశారు. కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నందు జరిగే ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిలను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు తెలియ జేశారు. ఈసందర్భంగా 10 గంటలకు శమీ పూజ, అనంతరం మధ్యా హ్నా ం అన్నదానం, సాయంత్రం ఆరున్నర గంటలకు రాపర్తి ప్రసాద్ శర్మచే శివా రాధన, కోటి దీపోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. మణికంఠ, సాయి స్వాములచే అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించడం జరుగుతుం దన్నా రు. భజనలు, అఖండ హారతి, అల్పాహార విందు కార్యక్రమాలు ఏర్పా టు చేసినట్లు తెలియజేశారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నరసాపురంలో ముగిసిన రెవెన్యూ రీసర్వే సదస్సు



**కోరుకొండ, నవంబరు 16 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో రెండు రోజులపాటు జరిగిన రెవిన్యూ రీసర్వే సదస్సు శనివారంతో ముగిసింది. తహసిల్దార్ సుస్వాగతం, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ రజిని ఆధ్వర్యంలో రెండు రోజులలో భూ సమస్యలపై 121 దరఖాస్తులు అందాయి. రీ సర్వేలో వచ్చిన భూ వ్యత్యాసాలు, ఇతర రెవిన్యూ సమస్యలపై రైతులు తమ అర్జీలను అధికారులకు అందజేశారు.

ఈకార్యక్రమంలో ఎం పీటీసీ సభ్యులు పీతా శ్రీనుబాబు, జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రగడ జోగారావు, సోషల్ మీడియా కన్వీనర్ దేవీ వరప్రసాద్, మాజీ సొసైటీ చైర్మన్ మారిశెట్టి తేజోవీరన్ననాయుడు, టిడిపి నాయకులు పెదపాటి భీమ రాజు, మండల సర్వేయర్ ఎండి సుల్తాన్ ఖాన్, వీఆర్వో సుబ్బయ్య, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలి

### ప్రజా సంఘాలు డిమాండ్




**అనకాపల్లి,నవంబరు 16 (ఆంధ్రపత్రిక) :** అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలు పరిష్కరించాలని అనకాపల్లి ఆర్డీవో కి ప్రజా సంఘాలు వినతిపత్రం అందజేయడం జరిగింది. అచ్చుతాపురం నుండి మునగపాక మీదుగా అనకాపల్లి బైపాస్ వరకు 100 అడుగుల రోడ్డు విస్తరణకు ప్రభుత్వం సేకరిస్తున్న భూములు రోడ్డుకి ఇరువైపులా ఇల్లు, షాపులు ,భూములు కోల్పోతున్న నిర్వాసితులు సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రధానంగా ఇప్పటికే భూములు కోల్పోతున్న వారి పేర్లు లిస్టులో తప్పులు ఉన్నాయని ఈ తప్పులు సరిచేసి ఫైనల్ లిస్ట్ ప్రకటించాలని రోడ్డుకు ఇరువైపులా జిరాయితి భూములలో ఇల్లు, షాపులు కోల్పోతున్న అనేక మందికి పేర్లు ఇప్పటికీ నమోదు చేయలేదు. ఆర్ అండ్ బి వారు ఫైనల్ చేసిన లిస్టు ఇప్పటికీ ప్రకటించలేదు దీంతో నిర్వాసితులు అందరూ ఆందోళనకు గురవుతున్నారు.

ఈ లిస్టును వెంటనే బహిరంగపరిచి తప్పులు లేకుండా ఫైనల్ లిస్ట్ పెట్టాలని రోడ్డు విస్తరణలో పూర్తిగా ఇల్లు, షాపులు కోల్పోయిన వారికి ముప్పావు శాతం పోయినవారికి స్థలాలు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని రోడ్డు కిరువైపులా ఏళ్ల తరబడి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్న వారికి పరిహారం ఇవ్వాలని, భూములు, ఇల్లు ,షాపులు కోల్పోతున్న వారికి అందరికీ ఒకేసారి పేమెంటు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, కొబ్బరి మొక్కలు, బోర్లు నేటికీ సర్వే చేయలేదని ఈ సమస్యలు పరిష్కరించిన తర్వాతే నిర్వాసితుల వద్ద సంతకాలు సేకరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. రామ సదాశివరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రీ. అప్పారావు ,సిఐటియు మునగపాక కార్యదర్శి కే. బ్రహ్మాజీ, ఎస్సీ జడ్ నిర్వహిస్తున్న సంక్షేమ సంఘం అధ్యక్షులు బుద్ధ. రంగారావు, ఎస్. కనుమనాయుడు, అచ్చుతాపురం టు అనకాపల్లి రోడ్డు విస్తరణ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆర్ .రాము వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

# చేయని తప్పుకు శిక్ష అనుభవించా

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చాను. దాన్ని అమలు చేయడం వల్ల టెలికాం రంగం వృద్ధి చెందింది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని తీసుకొస్తున్నాం. దీని ద్వారా ప్రజలకు చేరువగా, సులువుగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నదే మా లక్ష్యం. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి. ఏఐ, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు సాధించవచ్చు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చని అన్నారు. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో యువకులు తక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30-40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి.. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నాను. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందు ఉంటుంది. భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోంది. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుంది. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీయే కూటమిపై జనానికి భరోసా కలిగింది.

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నామని ఆయన అన్నారు.

## పది దాటినా చీకటి.. చీకటి

**న్యూఢిల్లీ, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరుగుతున్నది. గాలిలో తేమ పెరిగినా కొద్ది కాలుష్యం తీవ్రమవుతున్నది. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 దాటింది. భజన్‌పురా ఏరియాలో ఉదయం 10 గంటలైనా మందక పొగతో చీకటి చీకటిగానే ఉంది. రోడ్లపై విజబిలిటీ సరిగా లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పొల్యూషన్‌ను తగ్గించేందుకు ఢిల్లీ సర్కారు, అధికార యంత్రాంగం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం పెద్దగా కనిపించడం లేదు. గ్రేప్ నియమాలు కూడా పొల్యూషన్‌ను కంట్రోల్ చేయలేక పోతున్నాయి.

## బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

(మొదటిపేజీ తరువాయి)

నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18-19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న జీ-20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో డి జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయనాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా-కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

## రామోజీరావు బాటలు నేటికీ ఆదర్శం

**హైదరాబాద్,నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** విలువలతో కూడిన జర్నలిజానికి నిదర్శనంగా నిలిచిన బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. రామోజీరావు జయంతి సందర్భంగా నివాళులర్పించారు. "ఆయన పెట్టిన ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. మీడియా మొదలుకుని అనేక రంగాల్లో వారు వేసిన బాటలు నేటికీ ఆదర్శంగా, ఎందరో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. వ్యక్తిగా మొదలై శక్తిమంతమైన వ్యవస్థగా ఎదిగిన రామోజీరావు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శనీయం" అని వెంకయ్యనాయుడు తెలిపారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



**తిరువూరు, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తిరువూరు శాఖ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తిరువూరులోని శ్రీ భగవాన్ మహర్షి ఆశ్రమం. అమ్మ ఆశ్రమం. దివ్యాంగుల సేవా ఆశ్రమాల్లో దివ్యాంగులు. వృద్ధులు. అనాధలకు ఆహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రారంభమైన రోజునే జాతీయ పత్రికా దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం. జర్నలిస్టు మిత్రులు వ్రాసే వార్తల విషయంలో సంబంధిత జర్నలిస్టులపై వ్యక్తిగతంగా దృష్టి కేంద్రీకరించకుండా. చట్టబద్ధమైన చర్యలతోనే వాస్తవ అవాస్తవాలను గ్రహించే విధంగా జర్నలిస్టులకు పరోక్షంగా రక్షణగా ఏర్పాటైన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి సంబంధించిన తదితర కార్యాచరణలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ మొహమ్మద్ ఖాజా మొహీయుద్దీన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మొహమ్మద్ అసుదుల్లా తిరువూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బద్రి ప్రధాన కార్యదర్శి విజయ్ గౌరవాధ్యక్షుడు షేక్ సైదులు సీనియర్ జర్నలిస్టు బలుసు పాటి వెంకటేశ్వరరావు మొహమ్మద్ గౌస్ సందాని కిషోర్ పాల్గొన్నారు.

## వాడివేడిగా ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కోస్తా జిల్లాలకు చెందిన సీనియర్ సభ్యుడు జ్యోతుల నెహ్రూ మాట్లాడిన విషయం తెలిసిందే. ఇసుక పాలసీని ఆయన తప్పు పట్టారు. దీనివల్ల ప్రభుత్వానికి మంచి పేరు రావట్లేదని తేల్చి చెప్పారు. దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని, ఇసుక అమ్మకాల్లో అధికారుల జోక్యాన్ని తగ్గించాలని సూచించారు. గత విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఇప్పుడు తాజాగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ సభ్యుడు కూన రవికుమార్ గళం విప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా జరిగే జీరో అవర్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. జీరో అవర్‌లో సభ్యులు లేవనెత్తే సమస్యలు, అంశాల గురించి ఎవరు నోట్ చేసుకుంటున్నారో తెలియట్లేదని అన్నారు. జీరో అవర్.. డ్రైవర్ లేని కారులా ఉందని కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. దీనికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందిస్తూ.. మంత్రులు ఉన్నారని, వాళ్లు నోట్ చేసుకుంటున్నారని, నిండు సభలో అలా అసత్యాలు మాట్లాడకూడదని హితవు పలికారు. దీనికి కూన రవికుమార్ బదులిస్తూ 10 మంది మంత్రులు ఉన్నారని, ఎవరు నోట్ చేసుకుంటున్నారని చెప్పారు. జీరో అవర్‌లో సభ్యులు లేవనెత్తే అంశాలను తాము నోట్ చేసుకున్నామంటూ ఒక మంత్రి లేచి సమాధానం ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదని గుర్తుచేశారు. నోట్ చేసుకోకపోయినా అదొక ఆనందంగా ఉండేదని, ఇప్పుడు జీరో అవర్.. డ్రైవర్ లేని కారులా ఉందని అన్నారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జీరో అవర్‌లో సభ్యులు ప్రస్తావించే అంశాలన్నీ శాఖలవారీగా మంత్రుల దృష్టికి వస్తుందని, అనంతరం దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామనే విషయాన్ని మళ్లీ సదరు సభ్యుడికి తెలియజేస్తామని అన్నారు. ఈ సభకు ఎలాంటి సమస్యను తీసుకొచ్చారో.. వాటిని పరిష్కరిస్తామని, మళ్లీ దాని గురించి ఆ సభ్యుడికి తెలియజేస్తామనే మాట ఇస్తున్నానని, దీనిపై అనుమానాలు అక్కర్లేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అనంతరం కూన రవికుమార్ మాట్లాడారు. మంత్రి నోట్ చేసుకున్న అంశాలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి తీసుకున్న చర్యలకు సంబంధించిన సమాధానాలు కనీసం తరువాతి సభ సమావేశం అయ్యే నాటికి తమకు తెలియజేసినా తృప్తిగా ఉంటుందని, ఇది తన సలహా మాత్రమేనని చెప్పారు.

# గాలి వార్తలకు చెక్ పెట్టాలి

**అమరావతి, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో ప్రక్షాళన మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. ప్రతీ విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారాయన. స్వయంగా భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు. వారి నుంచి కీలక సమాచారాన్ని తీసుకున్నారు. కొత్త చట్టాలేవీ తీసుకు రాకుండా ఉన్నవాటికి పదును పెట్టాలనే ఆలోచన చేస్తున్నారు. ఇటీవల ఓ ఛానెల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలు బయటపెట్టారు ఛైర్మన్ బీఆర్ నాయుడు. తాము ఏ పని చేసినా బోర్డులో చర్చించిన తర్వాత, సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. టీటీడీ చాలా చట్టాలు తీసుకొచ్చిందని, కొత్తగా తీసుకొచ్చేవి ఏమీ లేవన్నారు. తిరుమలలో రాజకీయాల గురించి మాట్లాడడం కరెక్ట్ కాదని, దాన్ని పూర్తిగా బ్యాన్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు మనసులోని మాట బయటపెట్టారు టీటీడీ ఛైర్మన్. రాజకీయాలు మాట్లాడినవారు, వాటిని టెలికాస్ట్ చేసినవారిపై కేసులు పెట్టిస్తామన్నారు. తిరుమల పవిత్రను కాపాడడమే తమ ఉద్దేశ్యమన్నారు. గాలి వార్తలకు చెక్ పెట్టాలన్నది ఆయన ప్రధాన ఆలోచన. ప్రస్తుతం బోర్డులో చాలామంది పెద్దవాళ్లు ఉన్నారని, గతంలో పని చేసిన అనుభవం ఉందన్నారు బీఆర్ నాయుడు. శ్రీవారి ఆస్తులను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలన్నది మరో ఆలోచన. శ్రీవారి నగదు ప్రైవేటు బ్యాంకులో ఉండడం సరికాదన్నారు. పనిలోపనిగా శ్రీవాణి టికెట్లు విషయాన్ని ప్రస్తావించారు. దానికి సంబంధించిన టికెట్ల నిధులు నేరుగా శ్రీవారి ట్రస్టులో జమ అయ్యేలా మంతనాలు జరుపుతున్నారట. బోర్డు సభ్యుల ఆమోదం తర్వాత అప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతామన్నారు. భక్తులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు ఛైర్మన్ బీఆర్‌నాయుడు. శ్రీవారి దర్శనం పేరిట భక్తులను గంటల తరబడి కంటెయినర్‌లో లాక్ చేయడం కరెక్ట్ కాదన్నది ఆయన ఆలోచన. నీళ్లు, ఫుడ్, టిఫిన్ ఇస్తున్నారని అది సమస్య కాదని అన్నారు. ఒక వ్యక్తిని అన్ని గంటలు నిర్బంధించడం మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుందనేది తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడి భక్తులు తిరుమలకు వస్తుంటారని, కనీసం రెండు సెకన్ల పాటు దేవుడ్ని చూసే అవకాశం కల్పించలేకపోతున్నామని అన్నారు. అలాంటప్పుడు భక్తులకు శ్రీవారి మీద ఎలాంటి నమ్మకం కలుగుతుందని మనసులోని బాధను బయటపెట్టారు. అలాంటి భక్తులు మళ్లీ తిరుమల వస్తారా? అని అన్నారు. గతంలో తిరుమలకు వచ్చే భక్తులకు టైమింగ్ ట్యాగ్ వేసేవారని, దాన్ని ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నామని తెలిపారు. చాలామంది భక్తుల నుంచి సమాచారాన్ని సేకరించారాయన. తిరుమలకు వచ్చినా తమకు తృప్తిలేదని, వృద్ధులమని చెప్పినా లాగి పారేస్తున్నారంటూ మొరపెట్టుకున్నారట. టైమింగ్ ట్యాగ్ వేసి గంట లేదా రెండు సమయంలో దర్శనం జరిగేలా ప్లాన్ చేస్తున్నారట. ఎంతమంది వచ్చారన్నది ముఖ్యం కాదని, భక్తుడికి దర్శనమే ముఖ్యమంటున్నారు. దర్శనం అనేది భక్తులకు కరెక్ట్ టైమ్ ఇస్తే, చుట్టుపక్కల టెంపుల్‌ని సందర్శిస్తారని, వారికి కొంత తృప్తి కలుగుతుందని అంటున్నారు. బీఆర్ నాయుడు ఆలోచనలు కార్యరూపం దాల్చితే బోర్డు ఛైర్మన్‌గా భక్తుల మనసులో కలకాలం నిలిచిపోతారని అంటున్నారు శ్రీవారి భక్తులు.

## నందమూరి వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో కార్తీకదీపోత్సవం



**పెడన,నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** స్థానిక వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దీపోత్సవం నిర్వహించారు. కళాశాలలో ఉన్న ఉసిరి చెట్టు కింద పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అనంతలక్ష్మి ప్రవచనాలు వినిపించారు. విద్యార్థులు భక్తి గీతాలు సంబంధించి నృత్యాలు చేశారు. ఉత్తమ దీపాలంకరణ చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కుమార్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబా ప్రిన్సిపాల్ బిఆర్ఎస్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రాజా రమేష్ డిప్లమా ప్రిన్సిపాల్ ప్రసాద్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళాంజలి వార్షికోత్సవ వేడుకలు



**పెడన, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** స్థానిక మఠం వీధిలోని కళాంజలి హై స్కూల్ నందు యాన్యువల్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పెడన ఎస్సై 2 రాజేంద్రప్రసాద్ గవర్నమెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ వెంకటేష్ సివిల్ ఇంజనీర్ సుబ్బారావు పాల్గొన్నారు. బాలల దినోత్సవం వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే 2024 మార్చి ఎస్ .ఎస్ .సి లో 592 మార్కులు సాధించి మండల ఫస్ట్‌గా నిలిచిన జోయా ముస్కాన్‌కు 588 మార్పులు సాధించిన ఆయేషా గుల్ ఫామ్‌కు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ పిల్లలకు చదువుతోపాటు ఆటలు ఆడించడం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే వివిధ ఆటల పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థుల ను అభినందించారు డాక్టర్ బి.వెంకటేష్ మాట్లాడుతూ కళాంజలి లో విద్యా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయని కొనియాడారు. జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఫాన్సీ డ్రస్సులతో రాగా రైమ్స్ కు ప్రైమరీ విద్యార్థులు డాన్స్ చేశారు. హై స్కూల్ బాలురు చేసినా కరాటే విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. హై స్కూల్ విద్యార్థులు చేసిన అనేక నృత్య ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమానికి సహక రించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ కె. దిలీప్ కుమార్ ధన్యవాద ములు తెలియజేశారు.

# దేశం గర్వించేలా యువత

(మొదటిపేజీ తరువాయి)

కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# దారుణం

(మొదటిపేజీ తరువాయి)

గాయపడ్డారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని ఇంతకుముందు చెప్పి నా ఇప్పుడు భిన్నమైన వార్తలు వస్తున్నాయి. ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేసేందుకు ఓ నర్సు అగ్గిపుల్ల వెలిగించిందని, అగ్గిపుల్ల వెలిగిన వెంటనే వార్డు మొత్తం మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షి చెప్పారు. ఝాన్సీలోని రాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్‌లో తన కొడుకును చేర్చిన వారిలో హమీర్‌పూర్ నివాసి భగవాన్ దాస్ ఒకరు. నిన్న మంటలు చెలరేగినప్పుడు.. భగవాన్ దాస్ వార్డులో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు తెలిపారు. కానీ ఈ ఘటన వెనుక అసలు కారణాన్ని ప్రత్యక్ష సాక్షి భగవాన్ దాస్ చెప్పాడు. భగవాన్ దాస్ ప్రకారం.. పిల్లల వార్డులో ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేయడానికి నర్సు అగ్గిపుల్లని వెలిగించింది. ఆమె అగ్గిపెట్టె వెలిగించిన వెంటనే, వార్డు మొత్తం మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగిన వెంటనే, భగవాన్ దాస్ 3 నుంచి 4 మంది పిల్లలను తన మెడకు చుట్టికుని బయటకు పరిగెత్తాడు. కొంత మందిని రక్షించాడు. ఇదిలా ఉండగా.. ఈ ఘటనపై మరో ఆశ్చర్యకరమైన విషయం తెలిసింది. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక అలారం మోగింది. కానీ.. ఆ వార్డులో ఉంచిన అగ్నిమాపక సిలిండర్ల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. సిలిండర్‌లో నింపిన లిక్విడ్‌ను గడువు తేదీ కూడా ముగిసినట్లు తేలింది. అంటే అగ్నిమాపక యంత్రం గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా.. ఈ సిలిండర్లు ఖాళీగా ఉన్నాయని చూపించేందుకు ఇక్కడే ఉంచారు.

## జేపీ నడ్డా, ఖర్గేలకు వేర్వేరుగా ఈసీ నోటీసులు

**న్యూఢిల్లీ.నవంబరు 16:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో ప్రచార వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భాజపా, కాంగ్రెస్ నేతలు ఇటీవల ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఈసీ.. ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గేలకు వేర్వేరుగా లేఖలు రాసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఇటీవల కమలదళం ఫిర్యాదు చేసింది. మరోవైపు.. కేంద్ర మంత్రి అమిత్ షా కూడా ఇదే తప్పిదానికి పాల్పడ్డారంటూ హస్తం పార్టీ సైతం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే తమ నేతలపై వచ్చిన ఫిర్యాదులపై ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట కల్లా అధికారిక వివరణ ఇవ్వాలని ఇరుపార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. సంబంధిత ఫిర్యాదులనూ రెండు పక్షాలకు చేరవేసింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ప్రస్తావించింది. జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఇతరులకు ఆదర్శంగా మెలగాలని, సమాజంలో సున్నితమైన కూర్పును పాడుచేయొద్దని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింది. తమ మాటలు, ప్రస్తావనల్లో సంయమనం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా అగ్రనేతలపైనే ఉందని పేర్కొంది. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి గుర్తుచేసింది. ఇదిలా ఉండగా.. ఝార్ఖండ్‌లో ఇప్పటికే ఒకదశ ఎన్నికలు ముగిశాయి. 20న ఝార్ఖండ్ రెండోదశతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని అన్నారు. అతడికి సంబంధించి ఏవైనా విచారణలు చేయాల్సి ఉంటే భారత దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతామని తెలిపారు. అక్టోబరు 27, 28న మిల్టన్ పట్టణంలో కాల్పులు జరిపిన ఘటనలో సింగ్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు అతడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన దల్లాపై భారత్‌లో హత్య, వేధింపులు, అపహరణ సహా పలు కేసులు ఉన్నాయి. గతేడాది జనవరిలో భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పెద్ద మొత్తంలో డ్రగ్స్, ఆయుధాల స్మగ్లింగ్‌లో ఇతడి పాత్ర ఉందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ కూడా తెలిపింది. దల్లాకు సంబంధించిన పలుకేసులను జాతీయ విచారణ సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది, గుర్తు తెలియని వారి కాల్పుల్లో హతమైన నిజ్జర్‌కు దల్లా సన్నిహితుడు.

## శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, నవంబర్ 16 (ఆంధ్రపత్రిక):** విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికుల ను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు.

# నారా వారి ఇంట విషాదం




**హైదరాబాద్, నవంబరు 16 (ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి ఇంట విషాదం నెలకొంది. బాబు సోదరుడు, మాజీ చంద్రగిరి ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 1994లో తెదేపా నుంచి రామ్మూర్తి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రామ్మూర్తి నాయుడికి భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, గిరీశ్ ఉన్నారు. చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ తన కార్యక్రమాలను రద్దు చేసుకొని శనివారం ఉదయమే హైదరాబాద్ చేరుకున్నారు. దిల్లీలో ఉన్న సీఎం చంద్రబాబు మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. ఆదివారం నారా వారిపల్లెలో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ మేరకు భౌతిక కాయాన్ని తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాతమ్ముడు,చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మమ్మల్ని విడిచి వెళ్లిపోయాడని బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనసుతో ప్రజలకు సేవలు అందించిన నాయకుడు. మా నుంచి దూరమై మా కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని చంద్రబాబు ట్వీట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. న్నాన్న రామ్మూర్తి నాయుడు మృతి తీవ్ర విషాదం నింపిందని నారా లోకేశ్ అన్నారు. ఆయనతో నా చిన్ననాటి అనుబంధం కళ్ల ముందు కదలాడుతోంది. కన్నీటితో నివాళులు అర్పిస్తున్నా. ఇన్నాళ్లూ ఆయన మాకు కనిపించే ధైర్యం.. ఇకపై చిరకాల జ్ఞాపకం. ఆయన ఆత్మకు శాంతి కలగాలి. అంతులేని దుఃఖంలో ఉన్న నా సోదరులు, పిన్ని ధైర్యంగా ఉండాలని కోరుతున్నా అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణించారని తెలిసి చింతిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలి. సోదర వియోగంతో బాధపడుతున్న సీఎం చంద్రబాబుకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఉండటంతో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలకు హాజరు కాలేకపోతున్నా. రామ్మూర్తి నాయుడు కుమారుడు రోహిత్, కుటుంబ సభ్యులకు నా సంతాపం తెలుపుతున్నా అని అన్నారు. రామ్మూర్తి నాయుడు మృతికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు సంతాపం తెలిపారు. ఈ సమయంలో చంద్రబాబు కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మరణంపై తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని స్పీకర్ పేర్కొన్నారు. రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకూ చంద్రగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారని అయ్యన్న గుర్తు చేశారు. 994-1996 మధ్య తన సహచర శాసనసభ్యుడిగా రామ్మూర్తి పనిచేశారని, నియోజకవర్గానికి ఆయన విశిష్టమైన సేవలు మరవలేనివని స్పీకర్ అయ్యన్న కొనియాడారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థించినట్లు స్పీకర్ చెప్పుకొచ్చారు. రామ్మూర్తి నాయుడి సేవలను తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. నారా రామ్మూర్తి నాయుడు మృతి ఎంతో బాధించింది. ఆయన కుటుంబం, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు, తెదేపా కార్యకర్తలకు ఆయన మరణం తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం. ఆయన మృతి నారా కుటుంబానికి తీరని లోటు. ఆయన చంద్రగిరి ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. ఆయన పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివి. రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలగాలని మాజీ ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు.



ఐకాన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో నవంబర్ 16 వ తేదీన సాయంత్రం మూడు గంటల నుండి 400 ల మంది విద్యార్థులు 28 రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయ జానపద నృత్యంను ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు ఏషియన్ వరల్డ్ రికార్డ్ వారి సమక్షంలో 40 సెకండ్లలో ఐకాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు భారతదేశ పటం ఆకారంలో ఏర్పడి రికార్డును బద్దలు కొట్టరు. ఈ మహోన్నత కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే లో విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనంద్ రావు పాటిల్ గారు మరియు ముఖ్య అతిథిగా జాయింట్ సెక్రెటరీ టు గవర్నర్, జె.సూర్య ప్రకాష్ గారు (రాజ్ భవన్, విజయవాడ) పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఐకాన్ విద్యాసంస్థల అధినేత కె రాజేంద్ర, డైరెక్టర్ యద్ల పార్థసారధి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ చిత్రకారుడు బొండా జగన్మోహనరావుకు డ్రీమ్ పెయింట్ బ్రష్ మెగా అవుట్‌స్టాండింగ్ అచీవ్‌మెంట్ అవార్డు



**విజయవాడపశ్చిమ, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక) :** కలకత్తాకు చెందిన డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయస్థాయి ఆన్‌లై న్ ఆర్ట్ అండ్ ఫోటోగ్రఫీ పోటీల్లో విజయవా డకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పి డాక్టర్ బొండా జగన్మోహనరావుకు మెగా అవుట్ స్టాండింగ్ అచీవ్ మెంట్ అవార్డు లభించింది. భవానిపురంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్న బొండా జగన్మోహనరావు శనివారం మధ్యాహ్నం కొరియర్ ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల రీత్యా తాను కలకత్తాలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి వెళ్లలేకపోయినట్లు తెలిపారు. గిరిజనుల జీవన విధానంపై తాను గీచిన చిత్రాలకు గాను ఈ అవార్డులు లభించినట్లు బొండా జగన్మోహనరావు వివరించారు. డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ 2024 సంవత్సరంలో ప్రతి మూడు నెలలకు ఒక జాతీయస్థాయి ఆన్‌లైన్ పెయింటింగ్ పోటీలను నిర్వహించిందని, ఈ విధంగా 2024 సంవత్సరంలో మొత్తంగా నాలుగుసార్లు ఆన్‌లైన్ పోటీలు నిర్వహించగా ఈ నాలుగు పోటీల్లోనూ తాను అవార్డులు గెలుచుకు న్నట్లు వివరించారు. దీంతో తనకు ఈ మెగా అవుట్ స్టాండింగ్ అచీవ్మెంట్ సర్టిఫికెట్ తో పాటు మూడు మెమొంటోలను కూడా సంస్థ అందించిందని చెప్పారు.

తనకు ఇప్పటిదాకా వందల సంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వచ్చాయని వివరించారు. చిత్రకారులు సామాజికఅభ్యున్నతిని కాంక్షిస్తూ తమ చిత్రాలను గీయడం ద్వారా దేశానికి, సమాజానికి తమ సేవలను అందజేయాలని బొండా కోరారు. కాగా బొండా జగన్మోహన రావుకు డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ వారి ప్రతిష్టాత్మక అవార్డు లభించినట్లు తెలుసు కున్న పలువురు చిత్రకారులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ప్రతి పేదోడికి కూడు, గూడు లక్ష్యంగానే
# టీడీపీ పాలన
### ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**అమరావతి, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ ప్రతి పేదవాడికి కూడు, గూడు, నీడ ఉండాలనే లక్ష్యంతో పనిచేసిందని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. టిడ్కో ఇళ్లపై అసెంబ్లీలో లఘు చర్చ జరిగింది. ఈ విషయంపై ఆంజనేయులు కీలక విషయాలు తెలిపారు. 7 లక్షలు ఇళ్లను గతంలో ఎన్డీఏ ప్రభుత్వం శాంక్షన్ చేశారని అన్నారు. మొద టి దశలో 4 లక్షల 54 వేల ఇళ్లకు టెండర్ లు పిలిచారని గుర్తుచేశారు. 2019 ప్రారం భానికి 3 లక్షల 13 వేల 832 ఇల్లు 90 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. ఒక్క రూపాయికి ఇల్లు ఇస్తామని జగన్ మోసం చేశారని విమర్శించారు. ఏడాదికి 5 లక్షలు ఇల్లు ఇస్తామని చెప్పి అధికా రంలోకి వచ్చాక వాటిని పట్టించుకోలేదని అన్నారు. ఐదేళ్లలో 25 వేల ఇల్లు అన్నారని.. అయితే పట్టించు కోలేదని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డికు ప్యాలెస్‌లు కావాలని అన్నారు. బెంగళూరు, హైదారాబాద్, రుషికొండలో వాటిని కట్టారని చెప్పారు. రూ.430 కోట్లు ఖర్చు చేసి రుషికొండ ప్యాలెస్ కట్టారన్నారు. పేదవాడికి ఒక సెంట్ ఇల్లు అని, జగనన్న కాలనీ అన్నారని...అందులోనూ అక్రమాలు జరిగాయని తెలిపారు. ఎన్డీఏ మళ్లీ వచ్చి ఉంటే ఈ లక్షలాది ఇల్లు పూర్తి అయ్యేవని అన్నారు. ఇల్లు రాకపోగా పేదలకు బ్యాంక్‌ల నుంచి వాయిదాలు కట్టమని నోటీసులు వచ్చాయని అన్నారు. టిడ్కో ఇళ్ల కోసం రూ. 17 కోట్లు వడ్డీ చెల్లించారని... పేదవాడి డిపాజిట్లు చెల్లించలేదని అన్నారు. ఈ ఇళ్లను కూడా పేద వాళ్లకు కాకుండా వాళ్ల ఇష్టం వచ్చిన వాళ్లకు ఇచ్చారని చెప్పారు. 90 శాతం ఇల్లు పూర్తి అయినవి కూడా ఐదేళ్లలో పూర్తి చేయలేదని మండిపడ్డారు. వినుకొండలో 1200 ఇల్లు ప్రారంభిస్తే వాటిలో ఒకటి కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా కోకొల్లలుగా ఉన్నాయ న్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ప్రజలకు చాలా నష్టం వాటిల్లిందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

# తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీ



### శ్రీ శ్రీనివాసుడి దర్శనం కోసం బారులు తీరుతున్న జనం

**అమరావతి, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక) :** అసలే కార్తీకమాసం. ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఎక్కడ చూసినా ఓంకార నాదం వినిపిస్తోంది. అందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల కు కూడా భారీగా భక్తులు చేరుకుంటున్నారు. తిరుమల మాడవీ ధులు గోవిందా నామస్మరణతో మారుమ్రోగుతున్నాయి. ఎటుచూ సినా భక్తజనసందోహం తిరువీధులలో కనిపిస్తోంది. అలిపిరి నుండి గల కాలినడక దారి భక్తులతో నిండుగా కనిపిస్తోంది. శ్రీ శ్రీనివాసా శరణు.. శరణు అంటూ భక్తులు కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడి దర్శనం కోసం బారులు తీరుతున్నారు. దీనితో భక్తుల సేవలో తరించే టీటీడీ, ఎటువంటి అసౌకర్యం కలుగకుండా.. అన్ని చర్యలు చేపట్టింది. ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం పడుతుందని టీటీడీ ప్రకటించింది. అలాగే సోమవారం స్వామి వారిని 61,613 మంది భక్తులు దర్శించుకోగా.. 20,291 మంది భక్తులు తలనీలాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అంతేకాదు స్వామి వారికి భక్తు లు సమర్పించిన కానుకల ద్వారా రూ. 3.12 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. తిరుపతి శ్రీకపిలే శ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 15వ తేదీన కార్తీక పౌర్ణమి పర్వదినాన అన్నాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సంద ర్భంగా ఉదయం 2 గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపి, 2.30 నుంచి 4.30 గంటల వరకు అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపడతారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి దర్శనం ఉండదు. తర్వాత సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు భక్తులకు అన్నలింగ దర్శనం కల్పిస్తారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన చేపడతారు. శుద్ధి అనంతరం రాత్రి 7.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం..
### మన సాంస్కృతిక వైభవాన్ని నిలబెడతాం ; మంత్రి కందుల దుర్గేష్ వినతి



**అమరావతి, నవంబర్ 16, (ఆంధ్రపత్రిక) :** 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు విచ్చేసిన తెలుగువారికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల తరపున మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఆంధ్ర కళా వేదిక ఖతార్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సుపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషను కాపాడుకుంటాం.. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని నిలబెడుతాం అంటూ సదస్సులో చేస్తున్న ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తుందన్నారు. విదేశాల్లో ఉంటూ తెలుగు భాష మీద మక్కువతో చేస్తున్న కార్యక్రమాలు అందరికీ మార్గదర్శకం అన్నారు. అయితే, 9వ పర్యాయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వించదగ్గ అంశం అని రాష్ట్ర పర్యటన, సినిమాటోగ్రాఫి మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన తెలుగువారు అందరు ఒకే వేదికపై నిలబడి తెలుగు భాషను కాపాడుకుంటాం.. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని నిలబెడుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తెలుగు భాష పట్ల ఆసక్తి కనబర్చాలని సూచించారు.

## ట్రోల్ చేసే వారిపై కఠిన చర్యలు
# తీసుకోవాలి
### ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**అమరావతి,నవంబరు 16 (ఆంధ్రపత్రిక):** రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసి వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో శూన్యగంట సమయంలో స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో భవానీ అప్పట్లో మాట్లాడిన వ్యాఖ్యల్నే ట్రోల్ చేశారని, గత స్పీకంకు విజ్ఞప్తి చేసినా.. స్పందించలేదన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో దిశ చట్టం పేరిట జరిగిన దుర్వినియోగంపైనా విచారణ జరిపించాలని వాసు కోరారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టేవారికి శిక్ష పడేలా చట్టాలను సవరించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. శాసనసభలో జీరో అవర్‌లో మాట్లాడిన ఆమె.. అధికారంలో ఉండి కూడా సోషల్ మీడియా పోస్టుల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తెదేపా వాళ్లనే కాకుండా.. అన్ని పార్టీల నేతలనూ సోషల్ మీడియా సైకోలు ఇబ్బంది పెడుతున్నారని సభాపతి దృష్టికి తీసుకెళ్లారు.

# స్ఫూర్తి ప్రదాత రామోజీరావు
## ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి, నవంబరు 16 (ఆంధ్రపత్రిక):** రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకుడు రామోజీ రావు జయంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. విలువలతో కూడిన పాత్రికేయంతో, నిష్పక్షపాత వైఖరితో సమాజంపై తిరుగులేని ముద్ర వేసిన మహనీయుడని కొనియాడారు. వ్యాపారాల్లోనూ సమాజహితం, ప్రజా శ్రేయస్సు చూసిన ఏకైక వ్యాపారవేత్త అని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. తన సంస్థల ద్వారా సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసిన రామోజీరా వును స్మరించుకోవడం ప్రజలం దరి బాధ్యత అని, నిత్య స్ఫూర్తిగా నిలిచే ఆయన జీవితాన్ని మార్గదర్శిగా భావించి ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు.

**రామోజీరావు స్ఫూర్తి ప్రదాత: లోకేశ్**

రామోజీ సంస్థల వ్యవస్థాపకుడు రామోజీ రావు జయంతి సందర్భంగా మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి ఎనలేని సేవలందించిన రామో జీరావు.. స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. వ్యాపారం లోనూ సమాజ హితం కాంక్షించే ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## 2.3 లక్షల టిడ్కో ఇళ్లను రద్దు చేసిన
# వైఎస్ జగన్
### భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్



**అమరావతి,నవంబరు 16 (ఆంధ్రపత్రిక):** కేంద్ర ప్రభుత్వం గతంలో 7 లక్షల ఇళ్లు కేటాయించిందని భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. 5 లక్షల ఇళ్లకు పాలనా ఆమోదం కూడా ఇచ్చారని చెప్పారు. జగన్ దుర్మార్గంగా 2.3 లక్షల టిడ్కో ఇళ్లను వద్దని రద్దు చేశారని తెలిపారు. టిడ్కో ఇళ్లపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భగా విష్ణుకుమార్ రాజు మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం రాగానే కాంట్రాక్టర్లకు బిల్లులు నిలిపివేశారని చెప్పారు. కాంట్రాక్టర్గా తనకు రావాల్సిన బకాయే రూ.87 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. తన లాంటి వ్యక్తి పదిసార్లు ఆత్మహత్య చేసుకోవాలని.. గుండె ధైర్యం ఎక్కువ కాబట్టే ఆ పని చేయలేదని చెప్పారు. కాంట్రాక్టర్లను జగన్ చాలా రకాలుగా ఇబ్బంది పెట్టారని విమర్శించారు. బిల్లులు చెల్లించకపోయినా గుత్తేదారులు పని చేశారని వివరించారు.

# వేలేరుపాడులో విచారణ



**ఏలూరు, నవంబరు16 (ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కుటుంబంపై అసభ్య దూషణ లు చేసిన వైకాపా నాయ కుడు, రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌ను పోలీసులు విచారి స్తున్నారు. పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా వేలేరుపాడు పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నిస్తు న్నారు. సాయంత్రం వరకు విచారణ కొనసాగ నుంది. రెండు నెలల క్రితం ఉద్దగిరి రాణి అనే మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే అరెస్టయిన అనిల్ను విచారణ కోసం వేలేరుపాడు పోలీసులు కస్టడీకి కోరగా.. శు క్రవారం రాత్రి రాజమహేంద్రవరం జైలు నుంచి వేలేరుపాడుకు అతడిని తరలించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com